జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :59 పేజీలు 8 వెల : 5 శనివారం 08 నవంబర్ 2025






నేటినుంచి తెరుచుకోనున్న
## కాలేజీలు
ఫీజు రియంబర్స్‌మెంట్‌పై కుదరిరన సయోధ్య
భట్టితో సమాఖ్యప్రతినిధుల చర్చలు
వెంటనే బంద్ విరమిస్తున్నట్లు ప్రకటన



2లో

# వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

**అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా**

**వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ**

**కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శుభాకాంక్షలు తెలిపారు.**





# జుబ్లీ గెలుపుపై ఎవరి ధీమా వారిదే

**సర్వేలపైనా పలు పార్టీల నజర్**

**హైదరాబాద్:**గ్రేటర్ హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి మరో వారం రోజుల్లో ఉప ఎన్నిక జరుగుతోంది. ప్రస్తుతం బరిలో ఉన్న అన్ని ప్రధాన పార్టీల్లోనూ గెలుపుపై తీవ్రమైన సస్పెన్స్ కొనసాగుతోంది. ఎవరికి వారు గెలుపు గుర్రంపై ధీమా వ్యక్తం చేస్తున్నా అంతర్గత చర్చల్లో మాత్రం ప్రత్యర్థుల ఎత్తులపై చర్చలు వేస్తున్నారు. వారి కంటే మనం బాగా ప్రచారం చేస్తున్నామా ఎక్కడెక్కడ ? ముందు ఉన్నాం ఏ ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నాం అనేదానిపై రకరకాల సర్వేలు చేస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన ప్రచారాన్ని భేరీజు వేసుకుంటున్నారు. ఈ క్రమంలోని బిఆర్ఎస్ - కాంగ్రెస్ వర్గాలు సర్వేలను ఆధారం చేసుకుని గెలుపు తమది అంటూ ప్రచారం చేసుకోవడం ఒక అంశం అయితే .. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు ఆధారంగా ఆయా పార్టీలు తమ నాయకులకు పదవులు ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలిస్తూ ఉండటం విశేషం. కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి పదవులు ఆశించిన వారు .. నామినేటెడ్ పదవులు ఆశించిన వారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఆ పార్టీని గెలిపించేందుకు గట్టిగా కష్టపడుతున్నారు.

ఇక బిఆర్ఎస్ లోను ఇదే తరహా ప్రచారం జరుగుతోంది. పార్టీ పదవుల కోసం ఆశలు పెట్టుకున్న వారు ... వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఆశిస్తున్న వారు కేసీఆర్ దగ్గర మంచి మార్కుల కోసం .. కేటీఆర్ దగ్గర మంచి మార్కుల కోసం గట్టిగా కష్టపడుతున్నారు. ఉప ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ప్రయత్నాలు చేస్తున్నారు.


2లో

## ఢిల్లీతోపాటు ముంబైలో సాంకేతిక సమస్య

పలు విమానాల రాకపోకల్లో తీవ్ర అంతరాయం
ప్రయాణికులను అప్రమత్తం చేసిన విమానయానశాఖ


2లో

## దొంగచాటు అణు కార్యక్రమం పాక్‌కు అలవాటే

ట్రంప్ వ్యాఖ్యలకు విదేశాంగశాఖ స్పందన


2లో

## శబరిమలకు ప్రత్యేక రైళ్లు..

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఉద్యమం

**12న అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీలు**

**ఈ ఉద్యమాన్ని అంతా కలసి విజయం చేయాలి**

**పార్టీ నేతలకు సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు**

విజయవాడ:మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ఉద్యమం ప్రారంభించాం.. ప్రభుత్వం దిగివచ్చే వరకూ పోరాటం ఆగదు అని వైసీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు.. పార్టీ కీలక నేతలతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సమావేశంలో రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిర్వహించిన పోస్టర్‌ల ఆవిష్కరణ, కోటి సంతకాలు, రచ్చబండ



కార్యక్రమాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని తెలిపారు.. ఈ నెల 12న నియోజకవర్గాల్లో జరిగే ర్యాలీలకు అన్ని పార్టీలను, ప్రజా సంస్థలను కలుపుకుని పాల్గొనాలని సూచించారు. పార్టీ కమిటీలు, డేటా డిజిటలైజేషన్‌పై ప్రతి ఒక్కరూ సీరియస్‌గా దృష్టిపెట్టాలి. పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి అని ఆయన సూచించారు. ప్రభుత్వం దిగివచ్చే వరకూ పోరాటం ఆగదు.. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే నాటికి అంతా పకడ్బందీగా సిద్ధం కావాలి అని.. పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులు, పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇంఛార్జ్‌లకు పిలుపునిచ్చారు సజ్జల రామకృష్ణా రెడ్డి.. అంతేకాక, ప్రజలకు మరింత చేరువయ్యేలా గొంతెత్తి నినదించాలి. ప్రతి ఒక్కరూ మొక్కుబడిగా కాకుండా చిత్తశుద్ధితో పనిచేయాలి అని సూచించారు సజ్జల రామకృష్ణారెడ్డి.. కాగా, రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను పీపీపీ మోడ్‌లో అభివృద్ధి చేస్తామని కూటమి ప్రభుత్వం చెబుతుండగా.. పీపీపీ అంటే.. ఇది పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు మెడికల్ కాలేజీలను అప్పగించడమే అని వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు మండిపడుతున్నారు.. మెడికల్ కాలేజీలపై ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నారు.






# నిధులు అందుబాటులో ఉన్నా నిర్లక్ష్యమా

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**పంట నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి సాయం**

**సకాలంలో బీమా ప్రీమియం చెల్లించి రైతులను ఆదుకున్నాం**

**పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా ప్రత్యేక చర్యలు**

**పంటలకు ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా**

**రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేసేలాచర్యలు**

**కరువును శాశ్వతంగా తరిమేలా ప్రణాళికలు**

**ఆచార్య ఎన్‌జి రంగా జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు**

**గుంటూరు**రాష్ట్రంలో ఏ ఒక్క రైతూ అధైర్యపడొద్దు.. ఆత్మహత్యలు చేసుకోవద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన కౌలు రైతులకు పెట్టుబడి రాయితీ ఇస్తున్నామని తెలిపారు. పంటల బీమా ప్రీమియం కూడా జగన్ ప్రభుత్వం చెల్లించలేదని ధ్వజమెత్తారు. దీంతో పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వంలో ప్రీమియం సకాలంలో చెల్లించామని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. ఆచార్య ఎన్జీరంగా 125వ జయంతి ఉత్సవాల్లో సీఎం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రైతును ఆదుకునేందుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. మొన్నటి తుపానులో నష్టపోయిన రైతులను ఆదుకున్నాం. మేం వచ్చాక పంటల బీమా చెల్లించి రైతులకు అండగా నిలిచాం. పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకున్నాం. పంటలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు ఇస్తున్నాం అని వివరించారు. జలాశయాల్లో పుష్కలంగా నీళ్లు ఉన్నాయి. సాగునీటి ప్రాజెక్టులకు ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తున్నాం. రాయలసీమలో అన్ని రిజర్వాయర్లు పూర్తి చేశాం. కరవును శాశ్వతంగా నివారించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టాం. తరచుగా వచ్చే తుపాన్ల వల్ల కూడా రైతులు నష్టపోతున్నారని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రాజెక్టుల నిర్వాహణని గాలికొదిలేశారని, కనీసం గేట్లకు గ్రీజు కూడా పెట్టలేదని చంద్రబాబు నాయుడు ఆరోపించారు. 2014 నుంచి 2019 మధ్యలో వ్యవసాయ రంగంలో జీఎస్డీపీ 6 శాతం పైగా పెరిగిందని.. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత

**అధికారులత తీరుపై డిప్యూటి సిఎం పవన్ అసహనం**

అమరావతి: తన శాఖలోని ఇంజనీరింగ్ అధికారుల పని తీరుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ.. పనులు ఆశించినంత వేగంగా జరగడం లేదంటూ అధికారులను నిలదీశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకం సహా ప్రధాన కార్యక్రమాల అమలు స్థితిపై పవన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ రహదారుల నిర్మాణం, పర్యవేక్షణ కోసం త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



స్పష్టం చేశారు. ప్రాథమిక దశలో అడవి తల్లి బాట ప్రాజెక్టును ఈ కొత్త టెక్నాలజీకి అనుసంధానం చేస్తామని వెల్లడించారు. ఇక సాస్కీ నిధులతో ప్లలె పండగ 2.0 అమలు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి జల్ జీవన్ మిషన్ మరియు స్వమిత్వ పనులను స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. మార్చి నాటికి కోటి స్వమిత్వ కార్డులు ప్రజలకు పంపిణీ చేస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే సుమారు 761 గిరిజన గ్రామాలను అనుసంధానించే 662 రహదారుల నిర్మాణానికి 1,158 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరో 2,123 కోట్ల సాస్కీ నిధులతో 4,007 కిలోమీటర్ల గ్రామీణ రహదారులు, గోకులాలు మరియు డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

## సైబర్ క్రైమ్ పోలీసుల భారీ ఆపరేషన్

హైదరాబాద్: సైబర్ నేరగాళ్ల ఆగడాలను అరికట్టేందుకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు భారీ ఆపరేషన్ చేపట్టారు. అక్టోబర్ నెలలో 196 ఎఫ్ఐఆర్లు నమోదు చేసి.. 55 మందిని అరెస్టు చేశారు. బాధితులకు రూ.62.34 లక్షలు అప్పగించారు. సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతాల్లో రూ.107 కోట్ల లావాదేవీలు గుర్తించారు. వివిధ కేసుల్లో 8 రాష్ట్రాలకు చెందిన 55 మంది సైబర్ మోసగాళ్లను అరెస్టు చేసినట్లు శుక్రవారం పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు. చైనా పౌరుల ద్వారా డిజిటల్ అరెస్టు స్కామ్ చేస్తున్నట్లు గుర్తించారు. 62 ఏళ్ల వృద్ధుడి నుంచి రూ.1.07 కోట్లు దోచుకున్న ముఠాను సైబర్ క్రైమ్ పోలీసులు గత నెలలో అరెస్టు చేశారు. అదృశ్యమైన ఫోన్ ద్వారా ముగ్గురు నిందితులు రూ.1.95 లక్షలు దోచుకోగా వారిని కూడా అరెస్టు చేశారు. ఏపీలో ఫేక్ ట్రేడింగ్ యాప్తో రూ.24.17 లక్షలు మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేశారు. ఇన్వెస్ట్మెంట్, డిజిటల్ అరెస్టు, సోషల్ మీడియా ఫ్రాడ్ల ద్వారా 33 సైబర్ మోసాలు జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల నుంచి 31 సెల్ఫోన్లు, 14 చెక్‌బుక్కులు, 9 డెబిట్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు.

## పోచారంలో పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా

మేడ్చల్:కబ్జారాయుళ్ల నుంచి పార్క్ స్థలాన్ని హైడ్రా స్వాధీనం చేసుకుంది. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి చౌదరిగూడలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానిక శ్రీనివాస కాలనీలో 400 గజాల పార్కు స్థలాన్ని కబ్జాదారుల నుంచి హైడ్రా అధికారులు రక్షించారు. లే అవుట్ చేసిన సమయంలో ఈ స్థలాన్ని పార్కు కోసం కేటాయించారు. దాన్ని అభివృద్ధి చేయకపోవడంతో కొందరు తప్పుడు పత్రాలతో కబ్జా చేశారు. కాలనీవాసులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా వారి నుంచి స్పందన రాలేదు. దీంతో హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు విచారణ చేపట్టారు. కబ్జాకు గురయినట్లు తేలడంతో శుక్రవారం అధికారులు పార్కులో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించి, చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. హైడ్రా చర్యల పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కళాశాలల బంద్ విరమణ



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై నెలకొన్న సంక్షోభానికి తెరపడింది. ఉపముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్కతో ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు శుక్రవారం జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన యాజమాన్యాలు తమ సమ్మెను విరమించుకునేందుకు అంగీకరించాయి. దీంతో వేలాది మంది విద్యార్థులకు ఊరట లభించింది. అంగీకారం కుదరడంతో రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు శనివారం తిరిగి తెరుచుకోనున్నాయి. శుక్రవారం సాయంత్రం కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో సమావేశమై, తమకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ రూపంలో సుమారు రూ. 1500 కోట్ల బకాయిలు రావాల్సి ఉందని ప్రస్తావించారు. వారి విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న భట్టి విక్రమార్క, ప్రభుత్వం తరఫున కీలక హామీలతో సమస్యను సత్వరం పరిష్కరించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ. 600 కోట్లు విడుదల చేసిందని తెలియజేశారు. అంతేకాకుండా, తక్షణమే మరో రూ. 600 కోట్లు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. మిగిలిన రూ. 300 కోట్లను కూడా త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ విధంగా, యాజమాన్యాలు కోరిన పూర్తి బకాయిలను చెల్లించ డానికి ప్రభుత్వం మార్గం సుగమం చేసింది. ఈ క ÷–రమంలో ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చల అనంతరం బంద్ విరమిస్తున్నట్టు ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంజినీరింగ్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కళాశాలలతో పాటు డిగ్రీ, పీజీ కళాశాలలను ఈనెల 3వ తేదీ నుంచి బంద్ కారణంగా మూతబడ్డాయి. ప్రభుత్వంతో కాలేజీల యాజమాన్యాలు జరిపిన చర్చలు సఫలం కావడంతో కళాశాలలు యథావిధిగా తెరుచుకోనున్నాయి. ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య ఛైర్మన్ రమేష్ బాబు, పలువురు ఉన్నతాధికారులు చర్చల్లో పాల్గొన్నారు. బకాయిల చెల్లింపుతో ప్రస్తుత సమస్య పరిష్కారమైనప్పటికీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల విషయంలో భవిష్యత్తులో ఇలాంటి ఆటంకాలు తలెత్తకుండా ఉండేందుకు ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికను సిద్ధం చేస్తోంది. దీనిలో భాగంగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై సమగ్రంగా అధ్యయనం చేసి, సకాలంలో పారదర్శకంగా చెల్లింపులు జరిగేలా కొత్త మార్గదర్శకాలను సూచించడానికి త్వరలోనే ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని అమలు చేయనుంది.

## దొంగచాటు అణు కార్యక్రమం పాక్‌కు అలవాటే

న్యూఢిల్లీ: రహస్యంగా, చట్టవిరుద్ధంగా అణు కార్యకలాపాలు కొనసాగించడంలో పాకిస్థాన్‌కు దశాబ్దాల చరిత్ర ఉందని భారత విదేశాంగశాఖ స్పష్టం చేసింది. స్మగ్లింగ్, ఎగుమతి నియంత్రణ ఉల్లంఘనలు, రహస్య భాగస్వామ్యాలు దశాబ్దాలుగా పాకిస్థాన్‌కు అలవాటేనని తెలిపింది. ఏకే ఖాన్ నెట్‌వర్క్ విస్తరణ చుట్టూ ఇది కేంద్రీకృతమైందని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ప్రపంచంలో అణ్వాయుధాలను పరీక్షిస్తున్న దేశాల్లో పాకిస్థాన్ కూడా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై భారత్ స్పందించింది. ఆ వ్యాఖ్యలను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపింది. ఈ అంశాలను అంతర్జాతీయ సమాజం దృష్టికి భారత్ ఎల్లప్పుడూ తీసుకెళ్తూనే ఉంటుందని జైశ్వాల్ అన్నారు. వచ్చే ఏడాది భారత్‌లో పర్యటిస్తానని ట్రంప్ చేసిన ప్రకటన గురించి అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ.. దీనిపై ప్రస్తుతానికి తమకు ఎటువంటి సమాచారం లేదన్నారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నాయని, ఆ జాబితాలో పాకిస్థాన్ ఉందని అమెరికా అధ్యక్షుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయని, వాళ్లనెవ్వరూ ప్రశ్నించరని అన్నారు. తాము మాత్రం బహిరంగంగానే చెబుతామన్నారు. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా వాటి జోలికి వెళ్లలేదని..
ఇకపై అలా మిగిలిపోవాలనుకోవట్లేదన్నారు. ఇతర దేశాల మాదిరిగానే తామూ అణు పరీక్షలు నిర్వహిస్తామని ట్రంప్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

# బ్లాక్ మెయిల్ రాజకీయాలు



హైదరాబాద్: బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సిఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగిపోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు.కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ ఏర్పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. గ్యారంటీలు ఎగ్గొట్టిన అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. మూడేళ్ళ పాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్ అంటేనే బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి పారిశ్రామి కవేత్తలను బెదిరించిన చరిత్ర రేవంత్ ది అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అడుగుతోన్న కళాశాలను రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ ప్రారంభిం చిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను కేసీఆర్ కొనసాగించారని గుర్తుచేశారు. హైడ్రా విషయంలో డిప్యూటీ సీఎం భట్టి, సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారంటూ హరీష్ రావు మండిపడ్డారు.
బీఆర్ఎస్ నేతలు మర్రి జనార్ధన్ రెడ్డి, రవీందర్ రావు ఇంటిపై దాడులను మాజీ మంత్రి ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తోందన్నారు. కాంగ్రెస్ అరాచకాలపై 20 ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హోంమంత్రిగా, విద్యామంత్రిగా, మున్సిపల్ మంత్రిగా.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఎ÷–లాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిపై రోజుకో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తరాలు రాస్తున్నారని.. సొంత ప్రభుత్వంపై ముఖ్యమంత్రికి పట్టు లేదంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ హయాంలో క్రైం రేటు పెరిగిందన్నారు. కమిషన్ల కోసం కమాండ్ కంట్రోలు సెంటర్‌లో సీఎం సమీక్షలు చేస్తున్నారని మాజీమంత్రి ఆరోపించారు. బీజేపీ నుంచి 8 మంది
ఎంపీలు గెలిచినా తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. నవీన్ యాదవ్ తమ్ముడు వెంకట్ యాదవ్‌కు మూడు ఓట్లు ఉన్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని ఆరోపించారు. ప్రధాని చెప్పిన ఆర్ఆర్ టాక్స్‌పై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎప్పుడు వచ్చింది? ముస్లింలు ఎప్పుడు నుంచి ఉన్నారు అని నిలదీశారు. కాంగ్రెస్ లేకుంటే.. ముస్లింలు లేరన్న రేవంత్ రెడ్డి కామెంట్స్ అన్యాయమన్నారు. ముస్లింలను రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు.

# ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

హైదరాబాద్:ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసే కుట్రలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే.. ప్రైవేట్ కాలేజీ యజమాన్యాలని సీఎం రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తారా..? అని ఫైర్ అయ్యారంటే అరథం చేసుకోవచ్చన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రతినెలా బకాయిలు చెల్లిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చి మోసం చేసింది నిజం కాదా? అని నిలదీశారు. బకాయిలు చెల్లించకుండా కాలేజీలను మోసం చేస్తోంది నిజం కాదా? అని అన్నారు. శుక్రవారం బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతే... మరి టోకెన్లు ఎందుకు ఇచ్చినట్లు? అని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ఎందుకు హామీ ఇచ్చారని నిలదీశారు. చట్టసభలో ఇచ్చిన హామీకే విలువ లేకుంటే ఇక అసెంబ్లీకి విలువ ఏముందని అడిగారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్‌రెడ్డే చెప్పారు కదా? అని గుర్తుచేశారు. ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోతే కాలేజీలు ఎలా నడవాలని నిలదీశారు బండి సంజయ్. అధ్యాపకులకు జీతాలివ్వకపోతే విద్యార్థులకు చదవు చెప్పేదెవరు..? అని అడిగారు. కాలేజీ యాజమాన్యాలపై సీఎంకు ఉన్న కోపంతో.. విద్యార్థుల జీవితాలను బలి చేయాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. చట్టం పేరుతో బెదిరింపులకు పాల్పడితే పాలన నడవదనే విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించి చట్టం గురించి మాట్లాడితే మంచిదని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తారా? ఎత్తి వేస్తారా? ప్రజలకు స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేదాకా.. విద్యార్థులు, అధ్యాపకులు, కాలేజీ యాజమాన్యాల ఆందోళనకు బీజేపీ మద్దతు కొనసాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## వందేమాతరంతో ఆత్మవిశ్వాసం



హైదరాబాద్: వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోడీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోడీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ రచించారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళు ్తందని చెప్పారు. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని ప్రధాని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ అన్నారు. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఒక ప్రార్థన లాంటిదన్నారు.. ఇది మనల్ని చరిత్రలోకి తీసుకెళుతుంది. ఇది మన భవిష్యత్తుకు ధైర్యాన్ని ఇస్తుంది. భారతీయులు సాధించలేని సంకల్పం లేదు. సాధించలేని లక్ష్యం లేదని మోదీ పేర్కొన్నారు. నవంబర్ 7 అనేది ఒక చారిత్రాత్మక రోజు అని.. వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక 1950లో భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన సందర్భంగా ఈ వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల 'వందే మాతరం'గా పరిగణించింది. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది 2026, నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా వందేమాతరం జాతీయ గేయం సంస్మరణోత్సవాలను జరపాలని

## ఢిల్లీతోపాటు ముంబైలో సాంకేతిక సమస్య

ముంబై: సాంకేతిక సమస్య కారణంగా దిల్లీలో వందలాది విమానాల రాకపోకలపై ప్రభావం పడింది.ఇప్పుడు ముంబయిలోనూ అదే పరిస్థితి ఎదురైంది. ఈ మేరకు ఛత్రపతి శివాజీ మహారాజ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ అడ్వైజరీ జారీ చేసింది. దిల్లీలో ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్‌లో సాంకేతిక సమస్య కారణంగా విమాన కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడిందని వెల్లడించింది. విమానాలు ఆలస్యంగా నడిచే అవకాశం ఉందని ప్రయాణికులను అప్రమత్తం చేసింది. అప్‌డేట్ల కోసం సంబంధిత ఎయిర్‌లైన్స్‌ను సంప్రదించాలని సూచించింది. ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని తన ప్రకటనలో పేర్కొంది. ఆటోమేటిక్ మెసేజ్ స్విచింగ్ సిస్టమ్ లో సాంకేతిక సమస్య వల్లే అంతరాయం ఏర్పడిందని ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా ఇప్పటికే వెల్లడించింది. దీన్ని పరిష్కరించేందుకు సాంకేతిక బృందాలు ప్రయత్నిస్తున్నట్లు తెలిపింది. దిల్లీ ఎయిర్‌పోర్టు కూడా ఇదే విషయాన్ని వెల్లడిస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టు చేసింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌పోర్టు టెర్మినళ్ల లోపల, బోర్డింగ్ గేట్ల వద్ద భారీ సంఖ్యలో ప్రయాణికులు క్యూలో వేచిచూడాల్సి వస్తోంది. ఈ సమస్యకు సైబర్ దాడి ఏమైనా కారణమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ సాంకేతిక సమస్య కారణంగా ముంబయితో పాటు జైపూర్, లఖ్‌నవూ, వారణాసి, ఇతర అంతర్జాతీయ విమానాశ్రయాల్లో కార్యకలాపాలకు అంతరాయం ఏర్పడుతోంది. దిల్లీ నుంచి ఈ ఎయిర్‌పోర్టులకు వచ్చే విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

## శబరిమలకు ప్రత్యేక రైళ్లు..

హైదరాబాద్: అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలకు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసింది. శుక్రవారం నుంచి (నవంబర్ 7) జనవరి వరకు 60 ప్రత్యేక రైళ్లను తిప్పనుంది. చర్లపల్లి, మచిలీపట్నం, నర్సాపూర్ నుంచి శబరిమల సమీప స్టేషన్ల వరకు నడుపుతుంది. శుక్రవారం నుంచి ఈ రైళ్లకు సంబంధించిన టికెట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉంది. చర్లపల్లి నుంచి కొల్లాం (రైలు నంబర్ 07107)– నవంబర్ 17, 24 తేదీల్లో, డిసెంబర్ 1, 8, 15, 22, 29 తేదీల్లో, జనవరి 5, 12, 19 తేదీల్లో చర్లపల్లి నుంచి బయల్దేరుతాయి. ఇవి మరుసటి రోజు కొల్లాం చేరుకుంటాయి. మొత్తం 10 రైళ్లను అందుబాటులో ఉంచారు. ఇవి పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయి. కొల్లాం నుంచి చర్లపల్లి (రైలు నంబర్ 07108)– నవంబర్ 19, 26 తేదీల్లో, డిసెంబర్ 3, 10, 17, 24, 31 తేదీల్లో, జనవరి 7, 14, 21 తేదీల్లో కొల్లా నుంచి బయల్దేరుతాయి. మరుసటి రోజు చర్లపల్లి చేరుకుంటాయి. ఈ రైళ్లు రేణిగుంట, గూడూరు, గుంటూరు, పగిడిపల్లి మీదుగా వస్తాయి.

## అభివృద్ధి నిరోధకులు కిషన్‌రెడ్డి.. కేటీఆరే



ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం అని సీఎం విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా

పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణం అని సిఎం అన్నారు. 2047 నాటికి స్వాతంత్య్రం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం. ఉత్తర తెలంగాణ మొత్తం ఈ రెండు ఎలివేటెడ్ కారిడార్లపైనే ఆధారపడి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి.. వాటి అనుమతులకు ప్రయత్నం చేయలేదని అన్నారు. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చాం. అదనంగా కొత్తగూడెం, రామగుండం ఎయిర్‌పోర్టులకు ప్రయత్నాలు చేస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటి 6 నెలలు పార్లమెంట్ ఎన్నికలతో గడిచిపోయాయి. ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో పనిచేసింది ఏడాదిన్నర మాత్రమే. ఏడాదిన్నరలోనే రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. రూ.లక్ష కోట్ల ఆదాయం వచ్చే ఓఆర్ఆర్‌ను కేవలం రూ.7వేల కోట్లకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం అమ్ముకుంది. దీపావళి రోజు కూడా ఇళ్లలో డ్రగ్స్‌తో పట్టుబడిన వారిని ఏమనాలన్నారు.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీకి డిపాజిట్ రాదని...రాసిపెట్టుకోవాలని సీఎం రేవంత్ అన్నారు. బీజేపీ ఓడితే..హిందువులంతా బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నారని ఒప్పుకుంటారా.. బండి సంజయ్ దీనిని రెఫరెండంగా భావిస్తారా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ లో బీజేపీ గెలవాలని కిషన్ రెడ్డికే లేదన్నారు. బీఆర్ఎస్‌ను ఓడించండి..బీజేపీ డిపాజిట్ గల్లంతు చేయాలని పిలుపునిచ్చారు రేవంత్. ఏ ఎన్నికనైనా తాను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటానన్నారు రేవంత్.. పార్టీ అభ్యర్థి ఉన్న చోట తాను పోటీలో ఉన్నట్లే ఫీలవుతా... కేసీఆర్ లా ఫామ్ హౌస్ లో పడుకోవాలా? అని ప్రశ్నించారు. ప్రతీ ఎన్నిక తమ ప్రభుత్వ పనితీరుకు

## రైతులకు అండగా కూటమి ప్రభుత్వం




జీఎస్డీపీ మళ్లీ పడిపోయిందని ఆక్షేపించారు.రైతులకు పంటల బీమా చెల్లింపులో ఇబ్బంది లేకుండా చేశామని చెప్పుకొచ్చారు. కౌలు రైతులు ఎక్కువ భూమిలో వ్యవసాయం చేస్తున్నారని.. నష్టాలు వస్తే ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు.ఆచార్య ఎన్జీ రంగా 125వ జయంతితో పాటు వందేమాతరం 150 వసంతాల వేడుకలు ఒకే రోజు రావటం చరిత్ర అని అభివర్ణించారు. ఆచార్య ఎన్జీ రంగా 33 ఏళ్ల వయస్సులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని నడిపించారని కొనియాడారు. 1964లో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పార్లమెంట్‌లో ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని కీర్తించారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగుచోట్ల ఎంపీగా గెలిచిన చరిత్ర ఆచార్య ఎన్జీ రంగాది అని ప్రశంసించారు. స్వాతంత్య పోరాటంలో పాల్గొన్న ప్రముఖుల్లో ఎన్జీ రంగా ఒకరని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. ఆర్థిక శాస్త్రంలో నైపుణ్యత సాధించిన రంగా.. మహాత్మాగాంధీ పిలుపుతో స్వాతంత్య పోరాటంలో పాల్గొన్నారని నొక్కిచెప్పారు. సైమన్ కమిషన్ గో బ్యాక్, క్విట్ ఇండియా ఉద్యమంలో ఆచార్య ఎన్జీ రంగా పాల్గొన్నారని కీర్తించారు. కేవలం 33 ఏళ్ల వయసులో ఆంధ్రా రైతాంగ ఉద్యమాన్ని ముందుకు నడిపించారని కొనియాడారు. రైతులకు శిక్షణా పాఠశాల పెట్టి శిక్షణ అందించారని ఉద్ఘాటించారు. ఓవైపు దేశం కోసం మరో వైపు రైతుల కోసం ఆచార్య ఎన్జీ రంగా పోరాడారని నొక్కిచెప్పారు. ఆచార్య ఎన్జీ రంగా పార్లమెంట్‌లో ఉన్నంత కాలం రైతులు సుభిక్షంగా ఉంటారని నెహ్రూ వంటి వారు చెప్పారని ఉద్ఘాటించారు. ఆచార్య ఎన్జీ రంగా చేసిన పోరాటాలకు పద్మ విభూషణ్‌తో పాటు ఎన్నో అవార్డులు వచ్చాయని కీర్తించారు. తాను మొదటిసారి సీఎం కాగానే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆచార్య ఎన్జీ రంగా పేరు పెట్టానని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత యూనివర్సిటీ పేరు మార్చారని తెలిపారు. దీంతో ఏపీలో రంగా పేరిట వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. ప్రాంతాలకు అతీతంగా నాలుగు పార్లమెంట్ స్థానాల్లో ఎంపీగా గెలిచిన అరుదైన వ్యక్తి ఎన్జీ రంగా అని ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పీహెచ్డీ కోసం పని చేశామని ఉద్ఘాటించారు. దేశం కోసం పిల్లలు వద్దనుకుని జీవించిన రంగా దంపతులు ఆదర్శనీయులని కొనియాడారు. తాను మొదటి సారి మంత్రి అయిన సందర్భంగా ఎన్జీ రంగా కూడా మంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు సీఎం చంద్రబాబు. ఎన్డీయే ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. ప్రజల కోసం రైతు నిరంతరం పనిచేస్తున్నారని తెలిపారు. తాను ఐటీని ప్రోత్సహించి ఎందరో రైతు బిడ్డలను ఐటీ ఉద్యోగాల వైపు వెళ్లేలా చేశానని నొక్కిచెప్పారు. వ్యవసాయంలో ఖర్చులు తగ్గించి రైతుల ఆదాయం పెంచటంపై పరిశోధనలు జరుగుతున్నాయని వివరించారు. రైతులకు ఆదాయం పెరగాలంటే ఖర్చులు తగ్గాలి, దిగుబడి పెరగాలని సూచించారు.

## సకాలంలో ఇంటి పన్ను చెల్లించండి

గ్రామ సర్పంచ్ పాల్ దినకర్

**: కౌతాళం ఉదయం న్యూస్**



: గ్రామ ప్రజలు సకాలంలో ఇంటి పనులు చెల్లించి గ్రామ పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని గ్రామ సర్పంచ్ పాల్ దినకర్ పంచాయతి కార్యదర్శి జి ప్రకాశం పేర్కొన్నారు. ఇంటి పనులు చెల్లించేవారు ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవాలని కోరారు. ఫోన్ లింక్ చేసుకున్న వారు ఆన్లైన్లోనే ఇంటి పన్నులు సకాలంలో చెల్లించలని కోరారు. లేకున్నచో ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని గ్రామపంచాయతీకి రావలసిందిగా కోరారు.

## పత్తి రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనం ను జయప్రదం చేయండి..

**ఉదయం న్యూస్: దేవనకొండ నవంబర్ 7**



ఈనెల 18, 19వ తేదీలలో ఆదోనిలో జరిగే పత్తి రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనం లో అధిక సంఖ్యలో పత్తి రైతులు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే. నాగేంద్రయ్య, ఏపీ రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులు వై.కండప్ప లు తెలిపారు. శుక్రవారం దేవనకొండలో పత్తి రైతుల రాష్ట్రస్థాయి సమ్మేళనం కి సంబంధించిన కరపత్రాలు విడుదల చేసి, విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పత్తి రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్రస్థాయిలో సమ్మేళనం అదోనిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ కోసం ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు రైతులు కలసిరావాలన్నారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా పత్తి రైతులు పూర్తిగా నష్టపోయారని అన్నారు. కనీసం రైతులు సాగు కోసం పెట్టిన పెట్టుబడులు సైతం చేతికందని పరిస్థితి దాపురించిందన్నారు. కావున పత్తి రైతులను ఆదుకోవాలని, పత్తి రైతులకు అండగా ఈనెల 18, 19 తేదీలలో ఆదోనిలో నిర్వహించే రాష్ట్రస్థాయి సమ్మేళనంలో అధికంగా పత్తి రైతులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నాగేశ్వరరావు, వీరాంజి, భాస్కర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల సవితి ప్రేమను చూపిస్తున్న జగన్మోహన్ రెడ్డి

డీసీసీబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



రైతుల పట్ల జగన్మోహన్ రెడ్డి సవితి ప్రేమను చూపిస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం బద్వేలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదుకున్నట్టు చెప్పారు ముఖ్యంగా సబ్సిడీతో డ్రిప్ పరికరాలను అందించి వ్యవసాయాన్ని సులువు పద్ధతిగా మార్చినట్టు చెప్పారు అదేవిధంగా ఉద్యానవన పంటల్లో పూలు తోటలు కాయగూరలు తదితర పంటలు సాగుకు ప్రోత్సాహకాలు అన్ని ఇచ్చినట్లు చెప్పారు ముఖ్యంగా అన్నదాత సుఖీభవ గోకులం షెడ్లు నిర్మించినట్లు చెప్పారు ఉద్యానవన శాఖ ద్వారా గ్రీన్ హౌస్ ప్యాక్ హౌస్ లను నిర్మించేందుకు సబ్సిడీ అందించినట్లు తెలిపారు సబ్సిడీ ద్వారా రైతులకు ఎరువులు విత్తనాలు పశు గ్రాసం నాతోపాటు పాడి ఆవులు కొనుగోలుకు రుణాలను అందించినట్లు చెప్పారు అదే విధంగా సుమారు 800 కిలోమీటర్ల దూరం నుండి కోట్ల రూపాయల వ్యయం చేసి హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణానది జలాలను కుప్పానికి తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కిందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులకు అందిస్తున్న సేవలకు ప్రతి ఒక్కరూ రుణపడి ఉంటారని పేర్కొన్నారు ప్రతిపక్ష నాయకులు రైతుల పోయిన సవితి ప్రేమను చూపిస్తూ వారిని గతంలో ఆదుకోక గాలికి వదిలేసినట్లు తెలిపారు రైతులకు నిజమైన ప్రభుత్వం తెలుగుదేశం అంటూ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు

## చక్కటి విద్యతో మెరుగైన భవిష్యత్తు... ఎస్సై ఎన్.సి మల్లికార్జున

వ్యాసరచన పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన ఎస్ఐ.



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

చక్కటి విద్యతోనే మెరుగైన భవిష్యత్తు ఉంటుందని జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున తెలియజేశారు.పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రోజున తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జొన్నగిరి ఎస్సై మల్లికార్జున బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దేశ రక్షణలో అమరులైన పోలీసులను స్మరించుకోవాలని ఆయన తెలియజేశారు.దేశ రక్షణ కొరకు పోలీసుల విధులు,త్యాగాల గురించి విద్యార్థులకు ఆయన వివరించారు. విద్యార్థులందరూ చక్కగా చదువుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని ఆయన విద్యార్థులను తెలియజేశారు. అదేవిధంగా సమాజం పట్ల,చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదాల పట్ల పోలీసు అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్లూరప్ప, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టుబడిన రేషన్ బియ్యం తరలించే ప్రయత్నం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా బద్వేల్ పట్టణంలోని అబ్బరాతి వీధి లో సీజ్ చేసిన అక్రమ రేషన్ బియ్యాన్ని తరలించే ప్రయత్నం జరిగింది.చుట్టుపక్కల వారు సమాచారం ఇవ్వడంతో రెవెన్యూ అధికారులతో పాటు సీఐ లింగప్ప ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. బియ్యాన్ని తరలిస్తున్న విషయాన్ని గమనించిన పోలీసు రెవెన్యూ అధికారులు పరిశీలించారు.కొంతమంది వ్యక్తులు అక్రమంగా వేరే ప్రాంతానికి తరలించేందుకు ప్రయత్నంపై రెవెన్యూ అధికారులు కట్టడి చేసినట్లు సమాచారం. అక్రమ బియ్యం అక్కడే ఉన్నాయా లేక రాత్రి రాత్రికే తరలించారా అనే విషయం పై అధికారులు బట్టబయలు చేయాలి.

# తూకం వేసి డిపోలకు బియ్యం పంపిణీ చేయాలి

**ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి బస్తాకు 5నుండి 10 కిలోలు బియ్యం డిపోలకు తక్కువ వస్తుంది.చ**

**జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన జిల్లా రేషన్ డీలర్స్**

**ఉదయం న్యూస్ అల్లూరి జిల్లా పాడేరు నవంబర్:7**




మండల స్థాయి బియ్యం నిలువ గోదాం నుండి తూకం వేసి డిఆర్ డిపోలకు బియ్యం పంపిణీ చేయాలని, అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏ బి లచ్చన్న అన్నారు. శుక్రవారం పాడేరు ఐటిడిఏ స్పందన కార్యక్రమంలో జిల్లా డిఆర్ డిపోల డీలర్లతో కలిసి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం విలేకరులతో వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్నటువంటి గిరిజన సహకార సంస్థ గోదాముల నుండి బియ్యం తూకం వెయ్యకుండా బస్తాల లెక్కన పంపిణీ చేయడం వలన ఒకొక్క బస్తకి సుమారుగా ఐదు కేజీల నుండి 10 కేజీల వరకు తక్కువ వస్తుందని దీన్ని గమనించకుండా డీలర్లు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయడం వలన అనేక మందికి బియ్యం సరిపడడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మండల స్థాయి నిల్వ కేంద్రం నుండి ఖచ్చితమైన తూకంతో బియ్యాన్ని రేషన్ డిపోలకి పంపించాలని డిమాండ్ చేశారు.తూకం వేసి పంపించకపోవడం వల్ల మాకు రావాల్సిన 100 శాతం స్టాకు మాకు రావట్లేదని, ప్రతి బియ్యం బస్తాకి 580 గ్రాములు గోనె బరువును తీసేసి మిగిలిన బరువును మాత్రమే పరిగణించాలీ కానీ అలా జరగట్లేదన్నారు.ఇలా పంపించిన స్టాక్ ని మేము కార్డు దారులకు పంపిణి చేసే సమయం లో కొన్ని డిపోలలో చివరగా వచ్చే కార్డు దారులకు బియ్యం సరిపోవట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సరిపోకపోవడంతో కార్డు దారులు మాపై గొడవలకి దిగుతురన్నారు.చాలా వరకు డిపోలను ఆన్లైన్ చేశారు. కానీ ఈ పాస్ (ఇపోస్) డివైస్ లో ఉంటున్న సి బి లకి, డిపోలలో ఫిజికల్ గా ఉంటున్న సి బి లకి చాలా వ్యత్యాసం వస్తుందన్నారు.డీలర్లుగా పనిచేస్తున్న మేము దీనికి భాధ్యత వహించి ఆ భారాన్ని భరించవలసి వస్తుందని అన్నారు.మాకు వచ్చే తక్కువ కమిషన్ పై ఆధారపడి జీవిస్తున్న మాకు ఇది చాలా భారంగా ఉందని,ఆర్థికంగా చాలా నష్టపోతున్నామన్నారు. అనేక మార్లు గోదము ఇంచార్డ్ లకు మండల తహశీల్దారులకు కలిసి మా సమస్య చెప్పిన పరిష్కరించలేదని అన్నారు. మా సమస్య కలెక్టర్ దృష్టికి పెట్టి సమస్య పరిష్కారం చేసుకోవాలని ఉద్దేశంతో నేడు స్పందనలు కలెక్టర్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సనుకూలంగా స్పందించిన కలెక్టర్ మీ సమస్య పరిష్కారమాయే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని వారు అన్నారు. ఈ సందర్భంగా చింతపల్లి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిల్లో పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఈ సమస్యని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, చిన్న చిన్న సమస్యలు కూడా సరి చేయకపోతే అధికారులు దేనికోసం ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ సూర్యచందర్రావు, సెక్రెటరీ ఎస్ కృష్ణంరాజు, ట్రెజరరీ జి ఎల్ మూర్తి, కంగుపతి రాజు రాంబాబు భారత్ బాబు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో అద్భుతాలు సాధించాలి.

**.ప్రభుత్వాలపై ఆధారపడకుండా పలువురికి జీవనోపాధి కల్పించాలి.**

**.యువత ఆలోచనలకు పదునుపెడితే ఏదైనా సాధించవచ్చు.**

**కంప్యూటర్ యుగంలో అద్భుతాలు సాధించండి.**

**యువనాయకులు,వ్యాపారవేత్త,ఫైర్ బ్రాండ్ కత్తి శ్రావణి.**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



ప్రపంచదేశాల్లో యువత రాణించడం శుభసూచకం...యువత మేధాశక్తితో విజయాలు సాధిస్తున్నారు.పుట్టిన గడ్డకు,జన్మనిచ్చిన తల్లిదండ్రులకు,దేశానికి మంచిపేరు తీసుకొని రావడంలో యువత పాత్రకీలకంగామారింది.చదువే యువతకు పునాదిగా మారిపోయింది.యువత స్వశక్తితో విజయాలు సాధిస్తున్నారు.యువత ఆలోచనలకు పదును పెడితే ఎన్నో విజయాలు సాధించవచ్చని పుట్టినరోజు సందర్భంగా టీడీపీ యువ నాయకురాలు,వ్యాపారవేత్త,ఫైర్ బ్రాండ్ కత్తి శ్రావణి మాటల్లో యువత స్వశక్తితో అద్భుతాలు సాధించవచ్చని అభిప్రాయాన్నివెల్లడించారు.సమాజంలో యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వశక్తితో ముందుకు అడుగువేస్తే సాధించలేనిది లేదన్నారు.యువత ఆలోచనలకు పదును పెడితే ఎన్నో విజయాలు మీ సొంతం అవుతాయన్నారు.చదువుతో మంచి మేధస్సు పెరగడంతో విజయాలు సాధించి మరెందరికి ఉపాధి అవకాశాలుకల్పించవచ్చన్నారు.గతంలో యువత దేశానికే పరిమితం అయ్యేవారన్నారు .కంప్యూటర్ యుగంలో ప్రపంచదేశాలు ఔరా అన్న విధంగా కంప్యూటర్ పరిజ్ఞానం తో ప్రపంచంలో యువత మంచిపేరు తెచ్చుకున్నారన్నారు .ఇండియా లో చదివి ప్రస్తుతం అగ్రరాజ్యాల్లో సైతం యువత పెద్ద పెద్ద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.యువతకు చదువు శ్రీరామరక్షగామారిందన్నారు.తల్లిదండ్రులు పొలం పనులు,వ్యాపారాల్లో ఉంటూ పిల్లలు కష్టపడకుండా ఉండేందుకు రెక్కల కష్టంతో పిల్లలను చదివించి ప్రయోజకులనుచేశారన్నారు.తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలంగా అన్ని రంగాల్లో యువత పాత్ర అమోఘం అన్నారు.కంప్యూటర్ రంగంలో నిష్ణాతులైన యువత విదేశాల్లో ఉన్నత ఉద్యోగాలుచేస్తున్నారన్నారు.ప్రభుత్వాలు సైతం యువతలో దాగిఉన్న నైపుణ్యాన్ని గుర్తించి బాసటగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఉన్నత చదువులు చదివి కొందరు యువత పొలాల్లో అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు.లాభదాయకమైన పంటలు పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు.యువతలో పట్టుదల,సాధించాలనే తపన ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు.రైతు కుటుంబాల్లో పుట్టిన ఎందరో ఆణిముత్యాలు సాఫ్ట్వేర్ రంగాల్లో రాణిస్తూ దేశానికి,పుట్టిన గడ్డకు మంచిపేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్నారని అన్నారు.చిన్న వయసులో కొందరు యువత సారవేత్తలుగా ఎన్ని విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.రైతు కుటుంబంలో జన్మించిన కత్తి శ్రావణి సైతం మంచి చదువులు చదివి డేరింగ్ ,డ్యాసింగ్ గా వ్యాపారంలో,రాజకీయంలో చలాకీగా ఉండడానికి ప్రధాన కారణం చదువే.చిన్నతనం నుంచి ఒక గోల్ పెట్టుకొని కష్టాలను ఎదురినన్నా,మనోధైర్యాన్ని కోల్పోకుండా పట్టిన పట్టు విడిచిపెట్టకుండా అనుకున్నది ఎందుకు సాధించలేము,అధైర్య పడకుండా అనుకున్నది సాధిస్తూ వ్యాపార,రాజకీయ రంగాల్లో తనదైన శైలిలో ముద్రవేసుకున్నారు.సంఘంలో గుర్తింపు,వ్యాపారంలో అనుకున్నది సాధించాలని తలంపుతో అందరితో కలిసిపోతూ,స్నేహితుల సహకారం,సేవచేసే గుణం ఉండడంతో సక్సెస్ సాధించారు.యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చనీ,నిరాశ,నిస్పృహ తోడి సాధించలేని ధైర్యంతో ముందడుగు వేస్తే యువత సాధించలేనిది ఏమి లేదని నిరూపించారు.కత్తి శ్రావణి పుట్టినరోజు సందర్భంగా యువత సాధించలేనిది ఏమీలేదని ,అనుభవపూర్వకంగా జరిగిన సంఘటన ను పంచుకున్నారు.

## స్వార్థ రహిత సేవ చేసిన నారా భువనేశ్వర్ కి అత్యున్నత అంతర్జాతీయ గౌరవం

**ఉదయం న్యూస్ :-**



ఎన్టీఆర్ ట్రస్ట్ కు మేనేజింగ్ ట్రస్టీగా వ్యవహరిస్తూ వచ్చిన నారా భువనేశ్వరి అంకిత భావం, దాతృత్వం, వేలాది మంది జీవితాల్లో వెలుగులు నింపింది. ప్రజాసేవ, సామాజిక ప్రభావం, నాయకత్వం వంటి అంశాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులను ఎంపిక చేస్తుంది భువనేశ్వరి నేతృత్వం వహిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్, విద్య ఆరోగ్యం, మహిళా సాధికారత, విపత్తు సహాయం తదితర అంశాల్లో కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు, ఎన్టీఆర్ విద్యార్థి సహాయ పథకాలు, విపత్తు నిర్వహణ సేవలు, మహిళా ఆర్థిక స్వావలంబన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా, ప్రజల మన్నన పొందుతున్నాయి. ప్రత్యేకించి తల సేమియా రోగులకు ఉచితంగా బ్లడ్ ట్రాన్స్ ఫ్యూజిన్స్ నిర్వహించడంతోపాటు దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం కూడా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా సమాజానికి చేరువైన భువనేశ్వరి ప్రజాసేవ నాయకురాలిగా పేరు తెచ్చుకున్నారని నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్టుకూరు గ్రామం తెలుగుదేశం నాయకుడు మిట్టీ సురేష్ కొనియాడారు. సామాజిక సేవలో నిస్వార్థంగా, స్వచ్ఛందంగా, పనిచేస్తున్న వ్యక్తిగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు భువనేశ్వరి. పేద, మధ్యతరగతి కుటుంబాలకు నాణ్యమైన విద్యను అందించే ఉద్దేశంతో పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేశారు. ప్రతిభావంతులై ఉండి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇస్తున్నారు సాంకేతిక ఆధారిత విద్యకు ప్రాధాన్యమిస్తూ స్మార్ట్ క్లాస్ రూమ్స్, డిజిటల్ ల్యాబ్స్ ను అభివృద్ధి చేస్తున్నారు. బ్లడ్ బ్యాంకుల ద్వారా రక్తం అందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ వైద్య పరీక్షలు మందులు అందిస్తున్నారు. కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్లు, ప్లాస్మా డొనేషన్ డ్రైవ్స్, ఫుడ్ ప్యాకెట్లు పంపిణీ వంటి సేవలు అందించారు. మహిళా ఆర్థిక స్వలంబనకు, ప్రత్యేకించి గ్రామీణ మహిళలకు అవకాశం కల్పిస్తున్నారు. వరదలు, తుఫాన్లు, భూకంపాలు వచ్చినప్పుడు అత్యవసర సహాయమందిస్తూ ఆహారం బట్టలు, మందుల పంపిణీ చేస్తున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున భువనేశ్వరి నిర్వహించిన ప్రతి సేవ సామాజిక కార్యక్రమం ఒక కుటుంబాన్ని, ఒక గ్రామాన్ని, ఒక జీవితాన్ని మార్చగల శక్తిగా నిలిచింది. ఆమె రాజకీయ వర్గానికి చెందినప్పటికీ సేవలు మాత్రం పార్టీలకు అతీతంగా అందిస్తూ నేటి తరానికి ఆదర్శంగా నిలిచారు. సమాజం కోసం భువనేశ్వరి చేస్తున్న ఈ స్వచ్ఛంద సేవ యజ్ఞం ఇలాగే కొనసాగాలని, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని, నారా భువనేశ్వరి అంతర్జాతీయ స్థాయి పురస్కారాన్ని అందుకోవడం ప్రతి తెలుగు వారికి గర్వకారణమని మిట్టీ సురేష్ ఆనంద్ వ్యక్తం చేశారు

## వందేమాతరం గీతం దేశభక్తిని, ఐక్యతను, జాతీయత ప్రతిబింబిస్తుంది..

లిజిల్లా ఎస్పి సునీల్ షోరాన్ ఐపీఎస్

**నంద్యాల ప్రతినిధి**
**ఉదయం న్యూస్**



వందేమాతరం" జాతీయ గీతం భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ముఖ్యమైన పాట.ఈ గీతం నేటికి 150వ వసంతం పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో నంద్యాల జిల్లా ఎస్పి సునీల్ షోరాన అధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వతంత్ర ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన ఈ గీతం యొక్క ముఖ్య ఉద్దేశంలో సిబ్బందికి వివరించడం జరిగింది.

వందేమాతరం గీతం ను స్వర్గీయ బతిన్ చటర్జీ గారు 1852లో రచించినటువంటి వందేమాతర గీతాన్ని 1875లో భారత దేశ జాతీయ గీతం గా గుర్తించబడిందని, దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో చూపించిన స్ఫూర్తిని, త్యాగాన్ని గుర్తు చేస్తుందని, గతంలో ప్రజలలో చైతన్యానికి పాటల రూపంలో ఆటల రూపంలో ప్రజలలో చైతన్యాన్ని నింపడానికి ఎంతో ఉపయోగపడేదని, ఈ వందేమాతర గీతం భారతదేశంలో నివసించే అన్ని కులాలు మతాలు భాషలు ప్రాంతాలలో నివసించే ప్రజలలో స్వాతంత్ర్య సంపాదించడానికి ప్రజలను ఏకతాటిపై తేవడానికి ఈ వందేమాతర గీతం ఎంతో స్ఫూర్తిప్రదాయంగా నిలిచిందని అదే స్ఫూర్తిని ప్రజలకు సేవ చేసే క్రమంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది కొనసాగించాలని ఎస్పీ ఆకాంక్షించారు.అనంతరం దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,నలందా స్కూల్ విద్యార్థులు అంతా ఏకమై వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది తమ దేశభక్తిని, ఐక్యతను, జాతీయత పట్ల తమకున్న అంకితభావాన్ని మరోసారి చాటుకున్నారుఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పిఎం.జావలి ఐపీఎస్ జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి , డిఎస్పి శ్రీనివాసరావు గ ఇన్స్పెక్టర్లు మోహన్ రెడ్డి, సూర్యమౌళి ,జీవన్ బాబు,రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ సురేష్ బాబు గ సిబ్బంది ,పోలీసులు ,స్పెషల్ పార్టీ సిబ్బంది స్కూల్ విద్యార్థినులు పాల్గొన్నారు.



## వార్డులోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**ఉదయం న్యూస్ వనపర్తి**

వనపర్తి జిల్లా కేంద్రంలోని 33 వ వార్డులో విద్యుత్ సమస్యలపై మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ ఫోన్ ద్వారా అధికారులకు విన్నపించగా వార్డులో పర్యటించడం జరిగింది . వార్డులో లో వోల్టేజీ సమస్య మురుగు కాలువలో ఇనుప స్తంభాలు తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడం నివాస గృహాలకు దగ్గరలో ఉన్న విద్యుత్ వైర్లను ప్రమాదం లేకుండా ఏర్పాటు చేయాలని శ్రీ వెంకటేశ్వర దేవాలయం ముందు రోడ్డు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి రోడ్డుపైన వైర్లు లేకుండా చూడాలని మరియు భూమిపైనున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వెంటనే ప్రమాదాలకు గురి కాకుండా సేఫ్ జోన్ లో ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు వార్డు మొత్తం తిరిగి సూచించడం జరిగింది వార్డులోకి వచ్చిన విద్యుత్ అధికారులు %బాజు. ఐజు:ాబాజు% అధికారులు వెంటనే వార్డులోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని అసిస్టెంట్ ఏఈ లైన్మెన్ లకు ఆదేశాలు జారీ చేసి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది

## బ్రాహ్మణపల్లి హైస్కూల్లో న్యాయ సేవల అవగాహన సదస్సు

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, నవంబర్ 07:**



జాతీయ న్యాయ సేవల దినోత్సవము సందర్భంగా పిడుగురాళ్ళ మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సుఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి వారి ఆదేశానుసారం, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి సూచనల మేరకు పిడుగురాళ్ళ మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ టి. ప్రవళిక ఆధ్వర్యములో జాతీయ న్యాయ సేవల దినోత్సవము - నవంబర్ 9 సందర్భంగా న్యాయ అవగాహనా సదస్సు నవంబర్ 7 న పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించడం జరిగినది. ఈ న్యాయ అవగాహనా సదస్సు నందు న్యాయమూర్తి ప్రవళిక మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థులకు గల న్యాయ పరమైన హక్కులు, చట్టాలను గురించి తెలియజేసారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా సమానత్వం సాధించడానికి అందరికీ న్యాయం అందించాల్సిన ఆవశ్యకతను, పేదలైన వారికి ఉచిత న్యాయ సేవలు అందించడం యొక్క ప్రాముఖ్యతను, చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని నొక్కి చెప్పారు. అలాగే, వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌లు వంటి కార్యక్రమాలను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. అందరికీ న్యాయం అందినప్పుడే సమానత్వం సాధ్యమవుతుందన్నారు.

**పేదలకు న్యాయం :**

ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన వారికి ఉచిత న్యాయ సహాయం అందించడం న్యాయ సేవా సంస్థల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ప్రజలకు చట్టాలు, న్యాయ సంబంధిత విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేకమైన వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్‌లు, న్యాయ సహాయ కార్యక్రమాలను నిర్వహించాలి.

**చట్టాల ప్రాముఖ్యత:**

1995లో అమల్లోకి వచ్చిన న్యాయ సేవా అధికార చట్టం పేదలకు న్యాయం అందుబాటులోకి తేవడానికే రూపొందించబడిందన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొన్న బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె. కుమారస్వామి, మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవల దినోత్సవము యొక్క ప్రాముఖ్యతను తెలియజేసినారు. ఈ కార్యక్రమములో బార్ అస్సోసియేషన్ సెక్రటరీ కె. వెంకటేశ్వర్లు, న్యాయవాదులు వి వెంకట సుబ్బారావు, పిడుగురాళ్ళ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ మోహన్, పిడుగురాళ్ళ పట్టణ పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ వడ్లమూడి నాగార్జున, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ టి. శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమమును విజయవంతం చేసిన బార్ అసోసియేషన్ సభ్యులకు న్యాయమూర్తి టి. ప్రవళిక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మందులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:-డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



పాములపాడు:- ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మందులను ప్రజలు సద్వినియోగం చేసుకోని, తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని డివిఎంసి మెంబర్ లింగాల.నాగరాజు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పాములపాడు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలను పరిశీలించి డివిఎంసి మెంబర్- ఎల్.నాగరాజు మాట్లాడుతూ ఆస్తమా టీ.బి చర్మ వ్యాధులు కు మంచి మందులు ఉన్నాయని ఎలాంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవని ఆయన అన్నారు. రాష్ట్రంలో 126 ఆయుష్మాన్ మందిర్ వైద్యశాలలు ఉన్నాయని వాటిలో ఒకటి పాములపాడు మండల కేంద్రంలో ఉండడం ప్రజలు చేసుకున్న అదృష్టమని ఆయన అన్నారు. అలాగే కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, షుగర్ కు పలు రకాల వ్యాధులకు మందులు ఉన్నాయని ఆయన అన్నారు. మెదుడు వ్యాపు, చికెన్ గున్యా, డెంగ్యూ వ్యాధులు రాకుండా రోగనిరోధక శక్తిని పెంచే మందులు కూడా ఉన్నాయని ప్రైవేటు హాస్పిటల్ లకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకోకుండా ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలలో ఉచితంగా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే ఆయుర్వేద మందులపై ప్రజలకు అపోహలను తొలగించే విధంగా అవగాహన సదస్సులు పెట్టి ఆయుర్వేదంపై నమ్మకం కలిగేలా ప్రజలను చైతన్యవంతులు చేసే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. డాక్టర్లు కూడా సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని కోరారు. లేనిపక్షంలో పైఅధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాములపాడు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారిణి- డి.సావిత్రి, వైద్యశాల సిబ్బంది మేకల.రవి, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నేటితో వందేమాతరం గేయానికి 150 వసంతాలు

**పాఠశాలలలో,ప్రభుత్వ కార్యాలయాలలో వందేమాతరం విజయాన్ని ఆలపించిన అధికారులు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**





1875 వ సంవత్సరం నవంబర్ 7వ తేదీన బంకించంద్ర చటర్జీ ద్వారా రచింపబడిన ఈ గేయానికి నేటితో 150 వసంతాలు పూర్తి అయ్యాయని తుగ్గలి ఎస్సై బాల నరసింహులు,జొన్నగిరి ఎస్సై ఎన్.సి మల్లికార్జున లు తెలియజేశారు. శుక్రవారం రోజున మండల పరిధిలోని గల తుగ్గలి మరియు జొన్నగిరి పోలీస్ స్టేషన్ ల యందు జిల్లా ఉన్నత పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు తుగ్గలి తుగ్గలి ఎస్సై బాల నరసింహులు తుగ్గలి పోలీస్ సిబ్బందితో కలసి వందేమాతరం గేయాన్ని ఆలపించి, వందేమాతరం గేయం యొక్క విశిష్టతను ఆయన వివరించారు.అదేవిధంగా జొన్నగిరి పోలీస్ స్టేషన్ యందు ఎస్సై మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించి, వందేమాతరం గేయం యొక్క ప్రాముఖ్యతను గురించి ఆయన వివరించారు.అదేవిధంగా మండల పరిధిలోని గల ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల యందు ఉపాధ్యాయులు వందేమాతర గేయాన్ని ఆలపించి 150వ వసంతాల వేడుకలను విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గీతం ఎంతోమందికి స్ఫూర్తిని కలిగించిందని వారు తెలియజేశారు.తద్వారా ఈ వందేమాతర గీతాన్ని భారత ప్రభుత్వం జాతీయగీతంగా పరిగణించిందని వారు తెలియజేశారు. వందేమాతరం గేయం స్ఫూర్తితో పలు ఉద్యమాలలో ఎన్నో ఫలితాలను పోరాట యోధులు రాబట్టారని ఉపాధ్యాయులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీసులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవానికి రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ శాఖా మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ఆహ్వానం

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



నవంబర్ 12 వ తేదీన జరగబోయే రాయలసీమ విశ్వవిద్యాలయం 4వ స్నాతకోత్సవానికి హాజరు కావాలని రాష్ట్ర న్యాయ మరియు మైనారిటీ శాఖా మాత్యులు ఎన్ఎండి ఫరూక్ ని ఆహ్వానించడం జరిగిందని విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. వి. కృష్ణారెడ్డి తెలిపారు.. ఈరోజు మంత్రి కార్యాలయం లో గౌరవ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కు స్నాతకోత్సవ ఆహ్వాన పత్రిక ను అందజేసి, కార్యక్రమానికి ఖచ్చితంగా హాజరు కావాలని కోరడం జరిగింది..ఈ కార్యక్రమం లో నేషనల్ విద్యా సంస్థల అధినేత డా. యస్. ఇంతియాజ్ అహ్మద్, ప్రిన్సిపాల్ వేణుగోపాల్, విశ్వవిద్యాలయ ప్రతినిధులు శరత్, సుంకన్నలు తదితరులు పాల్గొన్నారు..



రాష్ట్రస్థాయి యూరాలజీ వైద్య వైజ్ఞానిక సదస్సు వివరాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఐ ఎం ఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, సదస్సు నిర్వాహక కార్యదర్శి డాక్టర్ భార్గవ వర్ధన్ రెడ్డి, కోశాధికారి డాక్టర్ జై బాబు రెడ్డి, కమిటీ సభ్యులు డాక్టర్ దాసరి రమేష్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి.

# వెయ్యి కోట్ల IASలు...!?




రాజకీయాల్లో ఉన్న రాజకీయ నాయకులు తమ అధికారాన్ని అడ్డం పెట్టుకుని వేల కోట్లు, లక్షల కోట్లు సంపాదించుకున్నారని, లక్షల కోట్లు కుదరనివారు వేల కోట్లు లేకపోతే వందల కోట్లు ఆస్తులు పోగేసుకుంటున్నారని దేశ వ్యాప్తంగా ప్రజల్లో చర్చ జరుగుతోంది. ఒకప్పుడు వంద కోట్లు అంటే పెద్ద మొత్తం..అయితే..ఇటీవల కాలంలో వంద కోట్లకు లెక్కే లేకుండా పోయింది. ఇప్పుడంతా...వేల, లక్షల కోట్ల లెక్కలే..! అధికార, ప్రతిపక్ష నేతలు వారు అన్నివేల కోట్లు తిన్నారు..వీరు లక్షల కోట్లు దండుకున్నారని విమర్శించుకుంటారు. అయితే..వీరందరిదీ ఒకటే దారి. ఒకరు ఎక్కువ మరొకరు తక్కువ. అయితే...ఇప్పుడు ఈ నాయకులకు కొందరు అధికారులు పోటీ ఇస్తూ వారితో పాటు అక్రమ సంపాదనను పోగేసుకుంటున్నారు. ముఖ్యంగా అధికారం చేతిలో ఉన్న అఖిల భారత సర్వీసు అధికారుల సంపాదన చూస్తే మతిపోవాల్సిందే. రాజకీయనాయకులు దగ్గరగా వీరూ దండుకుంటున్నారు. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది. దేశంలో పరిస్థితి ఎలా ఉన్నా..మన తెలుగు రాష్ట్రాల్లోని ఐఏఎస్ అధికారులు కొందరు వేయి కోట్లు పోగేశారనే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. అధికారపార్టీతో అంటకాగిన వీరు..అడ్డగోలుగా సంపాదించారని, ఇలా సంపాదించిన ఐఎఎస్‌లు తమ సంపాదనను సింగపూర్, ఇతర అరేబియా దేశాల్లో పెట్టుబడులు పెడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. గతంలో తెలంగాణలో కె.చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కొందరు ఐఏఎస్ అధికారులు వెయ్యికోట్లుకుపైగా సంపాదించారనే ఆరోపణలు వచ్చాయి. కెసిఆర్ పదవి నుంచి దిగిపోయిన తరువాత వారు ఇప్పుడూ దర్జాగా దండుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్మోహన్‌రెడ్డి ఉన్నప్పుడు కొందరు ఐఏఎస్‌లు ఇష్టారీతిన దండుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీరిలో కొందరు అత్యున్నతమైన పదవులు నిర్వహించారు. వీరు రిటైర్ అయ్యే నాటికి వెయ్యికోట్లు పోగేశారనే సాటి ఐఏఎస్‌లే వ్యక్తిగత సంభాషణల్లో చెప్పుకుంటున్నారు. ఇప్పుడు కూడా అటువంటి అధికారులు ఉన్నారని, అయితే వీరిపై ఈగ కూడా వాలదని వారు అంతగా ప్రభుత్వ పెద్దలను ప్రభావితం చేస్తున్నారంటున్నారు. వీరి అవినీతిపై సాక్ష్యాధారాలు ఉన్నా..వారికి కేంద్రంలోని పెద్దల అండ ఉండడంతో..ఇక్కడి ప్రభుత్వ పెద్దలు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారం టున్నారు. వారి వల్ల ప్రజలకు భారీ స్థాయిలో నష్టం జరుగు తున్నా..కేంద్ర పెద్దలకు ఆగ్రహం వస్తుందనే భయంతో. .వారిని వదిలేశారంటున్నారు. మొత్తం మీద. .రాజకీయనాయకులకు తీసిపోకుండా ఐఏఎస్‌లు కూడా వేల కోట్ల సంపదను పోగేస్తున్నారనే విమర్శలు జోరుగా వస్తున్నాయి.

# అధికారవ్యవస్థలో భారీ మార్పులు...!




ఏడాది ఆఖరులో అధికార వ్యవస్థలో భారీ మార్పులు జరగబోతున్నాయి. పాలనలో కీలకమైన స్థానాల్లో భారీ మార్పులు వస్తాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ నవంబర్ ఆఖరులో రిటైర్ కాబోతున్నారు. ఆయన స్థానంలో కొత్తవారికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా అవకాశం రానుంది. అదే సమయంలో ముఖ్యమంత్రి కార్యాలయంలో కూడా మార్పులు వస్తాయనే ప్రచారం ఉంది. ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసే కీలక ఐఏఎస్ కేంద్ర సర్వీసులకు వెళతారని ప్రచారం సాగుతోంది. ఆయనతో పాటు మరో యువ ఐఏఎస్‌ను కూడా అక్కడి నుంచి తప్పిస్తారని తెలుస్తోంది. వాస్తవానికి ముఖ్యమంత్రి కార్యాలయంలో పనిచేసే సీనియర్ ఐఏఎస్‌ను తప్పిస్తారని ప్రచారం జరుగుతున్నా..ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ఆయనే ఆ అధికారిని పిలిపించి కార్యాలయాన్ని అప్పగించినందును ఆయనను ఎట్టి పరిస్థితుల్లో తప్పించరనే భావన వ్యక్తం అవుతోంది. అయితే..ఇటీవల కాలంలో ఆ అధికారిపై కావాలనే కొందరు దుష్ప్రచారం చేస్తోన్న నేపథ్యంలో ఆయనంతట ఆయనే వెళ్లిపోవాలని కోరుకుంటున్నారని సచివాలయంలో ప్రచారం జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో ఆయన కేంద్ర సర్వీసులకు వెళతారనే ప్రచారం ఉంది. మరోవైపు డైనమిక్ ఐఏఎస్ అధికారి కాటమనేని భాస్కర్ కేంద్ర సర్వీసులకు వెళుతున్నారు. ఆయన కేంద్ర సర్వీసులకు వెళ్లడం ఇక లాంఛనమే. అయితే..ఆయన కేంద్ర సర్వీసులకు వెళ్లినా..రాష్ట్రంలోనే పనిచేస్తారంటున్నారు. ఆయనను విశాఖపోర్టు ఎండిగా నియమిస్తారనే ప్రచారం ఉంది. నిజాయితీపరుడు, సమర్థుడు, డైనమిక్ అధికారి అయిన కాటంనేని కేంద్రానికి వెళితే, ప్రస్తుతం ఆయన నిర్వహిస్తోన్న ఐటి, ఆర్‌టిజిఎస్ శాఖలకు మరో అధికారిని నియమించాల్సి ఉంటుంది. అదే సమయంలో సిఎంఓలో మార్పులు జరిగితే..అక్కడా కొత్తవారికి అవకాశం లభిస్తుంది.కాగా...ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు మరో ఆరు నెలలు సర్వీసు పొడిగిస్తారనే ప్రచారం ఉంది. అయితే..ఇదంత సులభమేమీ కాదు. గతంలోనే సాయి ప్రసాద్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారని, ఆయన ఇచ్చిన హామీ ప్రకారం సాయి ప్రసాద్‌ను ప్రభుత్వ కార్యదర్శిగా నియమిస్తారంటున్నారు. అయితే..విజయానంద్‌కు ఆర్‌ఇసి చైర్మన్‌గా అవకాశం ఇస్తారనే ప్రచారం ఉంది. అయితే..గత కొన్నాళ్లుగా విద్యుత్ వ్యవస్థపై వస్తోన్న విమర్శలకు విజయానంద్ కేంద్ర బిందువుగా ఉంటున్నారు. గత వైకాపా ప్రభుత్వంలో కానీ, అంతకు ముందున్న టిడిపి ప్రభుత్వంలో కానీ, విభజిత ఆంధ్రప్రదేశ్‌లో కానీ..విద్యుత్‌రంగం అంటే విజయానంద్..విజయానంద్ అంటే విద్యుత్‌శాఖ అన్నట్లుగా ఆయన పేరు మారుమ్రోగిపోయింది. ఇటువంటి పరిస్థితుల్లో ఆయన రిటైర్ అయిన తరువాత కూడా ప్రభుత్వం ఆయనను కొనసాగించి విమర్శలు, ఆరోపణలను ఇంకా అవకాశం ఇస్తుందా..? అనే అనుమానాలు ఉన్నాయి. కాగా..రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శిగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు అత్యంత ఇష్టుడైన ఓ సీనియర్ ఐఏఎస్‌ను నియమిస్తారనే ప్రచారం ఉంది. కొన్ని నెలల ముందే ఆయనను నియమించడానికి అంతా సిద్ధమైన సమయంలో ఓ పత్రికలో వచ్చిన వార్తతో ఆ ప్రతిపాదన వాయిదా పడిందంటున్నారు. దీనితో పాటు..మరి కొందరు శాఖాధిపతులను మార్చే అవకాశం ఉంది. మొత్తం మీద ఏడాదాఖరులో పాలనా వ్యవస్థలో భారీ మార్పులు జరగడం ఖాయమనే ప్రచారం సచివాలయంలో జోరుగా సాగుతోంది.

# కాంగ్రెస్ వదులకుంది మోడీ ఓన్ చేసుకున్నారు!

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



రాజకీయాల్లో ఏ చిన్న అవకాశం వచ్చినా ప్రత్యర్థులు దానిని తమకు అనుకూలంగా మార్చుకుంటారు. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో 2014 తర్వాత అనేక మార్పులు సంతరించుకున్నాయి. ప్రధాని పీఠంపై కూర్చున్న నరేంద్ర మోడీ..వ్యూహాత్మక అడుగులు వేయడంలో తనకు తానే సాటి అనిపించుకున్నారు. ఈ క్రమంలో ఆయన ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ ఏయే విషయాలను విస్మరించిందో.. ఆయా విషయాలను ఆయన అందిపుచ్చుకున్నారు. బీజేపీకి అనుకూలంగా మార్చుకున్నారు.

ఇలాంటి వాటిలో చాలా విషయాలు ఉన్నాయి. కొన్నింటిని పరిశీలిస్తే అవి నరేంద్ర మోడీకి రాజకీయంగా ఎంత మైలేజీ ఇచ్చాయన్నది అర్థమవుతుంది. వీటిలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్. వాస్తవానికి ఈయనకు బీజేపీకి సంబంధం లేదు. పైగా ఏ పునాదులపై బీజేపీ ఆవిర్భవించిందో..ఆ పునాదులను పెకలించే ప్రయత్నం చేశారు. పటేల్. అదే ఆర్ ఎస్ ఎస్. దేశానికి ఉప ముఖ్యమంత్రింగా ఉన్న సమయంలో ఆర్ ఎస్ ఎస్‌పై నిషేధం విధించారు. కానీ, మోడీ సర్కారు వచ్చాక ఆయనను ఓన్ చేసుకుంది.

తద్వారా..అదేసామాజిక వర్గాన్ని తనకు అనుకూలంగా తిప్పుకోవడమే కాదు. దేశవ్యాప్తంగా పటేల్ అంటే బీజేపీ మనిషిగా భావించే పరిస్థితిని తీసుకువచ్చారు. ఇది కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం తీసుకువచ్చింది. ఇక, ఆ తర్వాత.. కాలంలో రాష్ట్రపతిగా పనిచేసిన ప్రణబ్ ముఖర్జీని కూడా మోడీ ఓన్ చేసుకున్నారు. ఈయన గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బెంగాల్‌కు చెందిన ప్రణబ్..కాంగ్రెస్ వాదిగా..కేంద్ర మంత్రిగా ముద్ర వేసుకున్నారు. గాంధీల కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచారు.

కానీ, ఆయనకు మరణాంతరం భారత రత్న ఇవ్వాలన్న వాదనను కాంగ్రెస్ పక్కన పెట్టింది. దీనిని అంది పుచ్చుకున్న మోడీ..ఆయనకు భారత రత్న ప్రకటించి, పశ్చిమ బెంగాల్‌లో పాగా వేశారు. ఈ పరంపరలో ఇప్పుడు 'వందేమాతరం' గేయానికి పెద్దపీట వేశారు..మోడీ. వాస్తవానికి ఈ గేయాన్ని కూడా వెలుగులోకి తెచ్చింది.

స్వాతంత్ర సమరంలో పెద్ద ఎత్తున ఉద్యమంగా మలిచింది కూడా కాంగ్రెస్ పార్టీనే. కానీ, ఓన్ చేసుకోలేక పోయింది. ఇప్పుడు దీనిని బీజేపీ తరఫున మోడీ ఓన్ చేసుకుని.. దేశవ్యాప్తంగా పండుగలా నిర్వహిస్తున్నారు. అదేసమయంలో కర్పూరీ ఠాకూర్ బెంగాల్ మాజీ సీఎం,కు భారత రత్న ఇవ్వడం ద్వారా ఆయన సామాజిక వర్గాన్ని కూడా కాంగ్రెస్‌కు దూరం చేసిన వ్యవహారంలో మోడీ వ్యూహాన్ని గుర్తెరగాలి.

## రెయిన్బో పాఠశాల పై ఎందుకింత ప్రేమ కల్లారా చూస్తూ ఉన్న పట్టించుకోని మండల విద్యాధికారి ఎంఈఓ



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**

నందవరం రైన్బో పాఠశాల విద్యార్థుల ప్రాణాలు లెక్క చేయని జిల్లా విద్యాధికారి డిఇఒరైన్బో పాఠశాలను సిజ్ చేయాలని విద్యార్థి సంఘాల డిమాండ్ఈరోజు నందవరం మండలంలో ఉన్నటువంటి రైన్బో పాఠశాలపై మండల జిల్లా విద్యాధికారులకు ఎందుకు ఇంత ప్రేమ అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగాఆర్ యూ ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునాథ్, ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది మాట్లాడుతూ

కర్నూలు జిల్లా నందవరం మండలంలో ఉన్నటువంటి

రైన్బో పాఠశాలపై జిల్లా మండల విద్యాధికారులకు ఎందుకింత ప్రేమ విద్యార్థుల ప్రాణాలతో ఆటలు ఏంటి అని మరియుపాఠశాలలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నడుపుతున్నారు అని పాఠశాల మీద నుండి హై పవర్ మెయిన్ విద్యుత్ తీగలు వెళ్లడం జరిగింది పాఠశాల రేకుల షెడ్లలో నడపడం వలన ఆ రేకుల షెడ్లకు విద్యుత్ తీగల కు రెండు అడుగుల దూరం మాత్రమే ఉండడం జరుగుతుంది భారీ వర్షాలు వచ్చాయంటే పాఠశాల మొత్తానికి షాక్ తగిలే ప్రమాదం ఉంది ఆవేదన వ్యక్తం చేశారు మరియు ఇరుకిరుకు గదులలో విద్యార్థులను కూర్చోబెట్టడం జరుగుతుంది అన్ని పాఠశాలలో ఫ్యాన్లు వేయకపోవడం మరుగుదొడ్ల విషయాల్లో 400కు పైగా విద్యార్థులు ఉంటే వారికీ సరిపడా మరుగుదొడ్లు లేకపోవడం జరుగుతుందని ఇవే కాకుండా పాఠశాల బస్సులకు, వ్యాన్లకు సంబంధించి పరిమితికి మించి విద్యార్థులను ఒక పశువుల లాగా ఎక్కించుకోవడం జరుగుతుంది. గత సంవత్సరం నుండి ఇదే విధంగానే మండల జిల్లా విద్యాధికారులకు చెబుతూ ఉన్న వారు మాత్రం నోటీసులకే పరిమితం కావడం ఆశ్చర్యకరమైనటువంటి విషయం. విద్యార్థుల తల్లిదండ్రులను దగ్గర వేలల్లో ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రెయిన్బో పాఠశాలను సీజ్ చేసి విద్యార్థుల జీవితాలు కాపాడాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# భారత జాతి విజయ గీతిక వందేమాతరం

**నాగార్జునసాగర్, ఉదయం న్యూస్, నవంబర్ 07 :**



భారత జాతీయ విజయాతిక వందేమాతరం అని దక్షిణ విజయపురి (నాగార్జునసాగర్) ఆంధ్రప్రదేశ్ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ నయీం భాను అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరముల సందర్భంగా భారత ప్రభుత్వం ఆదేశాల మేరకుకళాశాలలో విద్యార్థులు కళాశాల సిబ్బంది సిఆర్పిఎఫ్ జవాన్లు జాతీయ పతాకాలతో జాతీయ గేయమైన వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భాను మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య సాధనలో వందేమాతరం నినాదం దేశ ప్రజలందరినీ ఐక్యం చేసిందని ఎంతోమంది త్యాగాల ఫలితమే మన స్వాతంత్ర్యం అని,
ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొనడం ఎంతో సంతోషదాయకమని విద్యార్థులకు వారు ప్రత్యక్షంగా కనిపించడం ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలియజేశారు. సిఆర్పిఎఫ్ (%జ్రాఖీ%) ఇన్స్పెక్టర్ జయచంద్ర నాయుడు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సాధనలో వందేమాతరగేయం ప్రజలలో దేశభక్తిని నింపిందని ఈనాటికీ వందేమాతర గేయం అదే స్ఫూర్తిని అందిస్తుందని విద్యార్థులతో కలిసి వందేమాతర గేయం ఆలపించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో కళాశాల
ప్రిన్సిపల్ నయీం భాను,
ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్ కే భాష, అసిస్టెంట్ ప్రిన్సిపల్ కెప్టెన్ విజయ్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కళాశాల విద్యార్థులు, సిఆర్పిఎఫ్ (%జ్రాఖీ%) కమాండింగ్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ జయచంద్ర నాయుడు ఇన్స్పెక్టర్ గిరీష్ చంద్ భట్, ఎస్సై కిమెస్సింగ్, ఎస్సై బసవరాజ్
%ఖీ 234 జ్రాఖీ% సిబ్బంది పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైదుకూరు నియోజకవర్గం స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా బాలకృష్ణారెడ్డి నియామకం.

**బ్రహ్మంగారి మఠం ఉదయం ప్రతినిధి**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైదుకూరు నియోజకవర్గం స్టూడెంట్ వింగ్ అధ్యక్షుడిగా బ్రహ్మంగారి మఠానికి చెందిన భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డిని నియామకం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ విద్యార్థి నాయకుడు బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ నన్ను నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యతలు అప్పగించిన మా అధినాయకుడు
మాజీ ముఖ్యమంత్రి వర్యులువై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారికి,కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి గారికి,వై.యస్.ఆర్.సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్
మైదుకూరు మాజీ ఎమ్మెల్యేపెద్దలు గౌరవనీయులైన శెట్టిపల్లె రఘురామిరెడ్డి గారికి,వై.యస్.ఆర్.సిపి కడప జిల్లా అధ్యక్షులుబిపి.రవీంద్రనాథ్ రెడ్డి గారికి,బి కృతజ్ఞతలు తెలుపుకుంటూ, మీ అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని – పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని మనస్ఫూర్తిగా హామీ ఇస్తున్నానన్నారు.




ఎప్పటికీ మీ ఆశీస్సులు, మద్దతు ఇలాగే నాపై ఉండాలని కోరుకుంటూ...మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలుమ భూమిరెడ్డి బాలకృష్ణారెడ్డి తెలిపారు.
పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని మనస్ఫూర్తిగా హామీ ఇస్తున్నానన్నారు.ఎప్పటికీ మీ ఆశీస్సులు, మద్దతు ఇలాగే నాపై ఉండాలని కోరుకుంటున్నాను.మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోసం విద్యార్థి నాయకుడిగా యువతను పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని పార్టీ నాయకులకు చేదోడు వాదోడుగా ముందుండి పోరాటాలు ఉద్యమాలు నడిపిస్తారని ఆయన పేర్కొన్నారు అంతేకాకుండా నియోజకవర్గంలో విద్యార్థిని విద్యార్థుల యొక్క సమస్యలు తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యలను పరిష్కరించేందుకు కూడా తన వంతుగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు

# కర్లపాలెం లో అబ్దుల్ కలాం ఫౌండేషన్ సేవలు

**కర్లపాలెం, ఉదయం న్యూస్, నవంబర్ 07 :**



కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రెసిడెంట్, గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష అన్నారు. కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం పెదగొల్లపాలెం గ్రామంలోని ఒక వృద్ధ మహిళకు 10 కేజీలు బియ్యంను ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష అందజేశారు. ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ, పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం, నిత్యావసర సరుకులు, దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోహిద్దీన్ బేగ్, ఆర్మీ బాజి, షేక్ ఇబ్రహీం, బహదూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు కలిసి మీడియా సమావేశంలో

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

11 వ తేదీ జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ తో గెలుస్తుంది.
ఆ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్ రెడ్డి కి చాలెంజ్ చేస్తున్న?
పార్లమెంట్ లో చేసిన సహాయం కు కేసీఆర్ కు గురు దక్షిణ కింద వారి అభ్యర్థిని బలిస్తున్నారు.
2018 ఎన్నికల్లో,
బిఆర్ఎస్-68,979
కాంగ్రెస్-52,975
బీజేపీ-8,517
2023 ఎన్నికల్లో,
బిఆర్ఎస్-80,549
కాంగ్రెస్-64212
బీజేపీ-25866
2024 పార్లమెంట్ ఎన్నికల్లో,
కాంగ్రెస్ కు 89,705 ఓట్లు రాగా
బీజేపీ-64,673
బిఆర్ఎస్-18,405





2023 శాసన సభ ఎన్నికల్లో, బీజేపీ 25 వేల ఓట్లు సాధిస్తే 2024 పార్లమెంట్ ఎన్నికల్లో, అదే శాసభ సభ నియోజకవర్గం నుండి 64 వేల ఓట్లు బీజేపీ కి ఎలా వచ్చాయి.
2023 శాసన సభ ఎన్నికల్లో 80 వేల ఓట్లు వస్తే పార్లమెంట్ లో బిఆర్ఎస్ కు కేవలం 18 వేల ఓట్లు ఎలా వచ్చాయి.
ఎన్నికల ఫలితాలు వెబ్సైట్ లో చూస్తే స్పష్టంగా కనిపిస్తుంది.
పార్లమెంట్ లో మీకు బిఆర్ఎస్ మద్దతు ఇస్తే శాసన సభలో బిఆర్ఎస్ కు మీరు మద్దతు ఇవ్వడం వల్లే లోపాయికారి ఒప్పందం వల్లే ఓట్లు పెంచుకోవాలిగారు.
2019 నుండి మీరు కేంద్ర మంత్రి గా ఉన్నారు..ఇప్పుడు బిఆర్ఎస్ కు ఉప ఎన్నికల్లో లోపాయికారి ఒప్పందంతో పని చేస్తున్నారు.
కేటీఆర్ తానా అంటే..కిషన్ రెడ్డి తందాన అంటారు.
గత ఎన్నికల్లో 25 వేల ఓట్లు వచ్చాయి ఇప్పుడు అన్ని ఓట్లు తెచ్చుకోగలరా అని కిషన్ రెడ్డి కి చాలెంజ్ చేస్తున్న?
మీకు 6 శాతం ఓట్లు తెచ్చుకుంటే డిపాజిట్ వస్తది.
ఇప్పుడు ఉప ఎన్నికల్లో డిపాజిట్ తెచ్చుకోగలరా.
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ కి 10 వేల ఓట్ల కంటే ఎక్కువ రావు.
కిషన్ రెడ్డి తక్కువ ఓట్లు వస్తే ఏం చేస్తావో చెప్పాలి.
బీజేపీ నాయకత్వాన్ని కోరుతున్న మీ నాయకులు బిఆర్ఎస్ తో లోపాయికారి చేసుకొని పని చేస్తున్నారు.
పార్టీని నమ్ముకొని కష్టపడుతున్న వారిని సమాధి చేస్తున్నారు.
2019 ఎన్నికల్లో బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ మద్దతు తీసుకున్న కిషన్ రెడ్డి..
కవిత ఎప్పటి నుండో చెప్తున్నారు బిఆర్ఎస్ ను బీజేపీ లో విలీనం చేసే కుట్ర జరిగిందని, కంటోన్మెంట్ ఉప ఎన్నికల మాదిరి కాంగ్రెస్ కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించండి.

# చేపల చెరువులో ఇప్పిస్తామని మోసం చేసిన. మార్ కొండయ్య ఊడుగల రాములు

**తగు చర్యలు తీసుకోవాలి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర మరియు మత్స్యకార జిల్లా అధికారికి జిల్లా ఎస్పీకి విజ్ఞప్తి చేసిన శారదమ్మ**

**ఉదయం న్యూస్ వనపర్తి**




నాగర్ కర్నూల్ జిల్లా షైన్ పల్లి గ్రామం శాయంపల్లి మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు మార్ కొండయ్య ఊడుగల రాములు చెరువు కుంటలు ఇప్పిస్తానని అని చెప్పి వనపర్తి చెందిన శారదమ్మ వారి కుమారుడు ఆంజనేయులు దగ్గర నుంచి అడ్వాన్సుగా పదివేల రూపాయలు వేలంపాట రోజు ఈనెల రెండో తేదీన 20 వేల రూపాయలు వసూలు చేసి మోసం చేసి వేరే వారికి అమ్ముకోవడం జరిగింది మత్స్యకారుల సంఘం షైన్ పల్లి గ్రామ పెద్దలను కలిసి న్యాయం చేయాలని కోరగా అందరూ ఏకమై వన్ సైడ్ మాట్లాడి నాకు అన్యాయం చేశారని చేపలు అమ్మే శారదమ్మ గారు ఊరు ఆడపిల్లను చూడకుండా నాకు మోసం చేశారు సార్ అని పత్రికా విలేకరుల విన్నపించుకోవడం జరిగింది నాకు న్యాయం చేయగలరని బిజినేపల్లి మచ్చకార సంఘం జిల్లా పెద్దలకు జిల్లా కలెక్టర్కు మరియు మత్స్యకార సంఘం జిల్లా అధికారులకు జిల్లా ఎస్పీ గారికి న్యాయం చేయాలని విన్నపిస్తున్నట్లు ఆమె తెలిపారు

# దివ్యాంగులకు సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



దివ్యాంగులకు ఉచిత త్రీవీలర్ మోటార్ సైకిళ్లు అర్హులైన దివ్యాంగులు దరఖాస్తులు చేసుకోవాలి:- కురువ.రమేష్ (ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ %ఁ% నియోజవర్గ టిడిపి యువ నాయకుడు)
మండల కేంద్రమైన పాములపాడులో, ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ %ఁ% నందికొట్కూరు నియోజవర్గ టిడిపి యువ నాయకుడు కురువ.రమేష్ మన రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గొప్ప కృషి చేస్తున్నారని, దివ్యాంగులకు ఉచితంగా రెట్రోపిట్టెడ్ త్రీవీలర్ మోటార్ సైకిళ్లు అందజేస్తున్నారని, అర్హులైన వాళ్లు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈసందర్భంగా నందికొ ట్కూరు నియోజకవర్గ టిడిపి యువ నాయకుడు %ఁ% ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్-కే.రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని దివ్యాంగులకు ఉచితంగా 1750 రెట్రోపిట్టెడ్ త్రీవీలర్ మోటార్ సైకిళ్లు కూటమి ప్రభుత్వం అందజేయనుందని, అర్హులైన వారు 25.11.2025 లోపు ఆన్ లైన్ లో ధరఖాస్తుచేసుకోవాలన్నారు. రెగ్యులర్ గ్రాడ్యుయేషన్, ఆపై ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు మరియు కనీసం 10 వతరగతి పాసై, స్వయం ఉపాధితో జీవించే వారు, 18 నుంచి 45 సంవత్సరాలలోపు వయసు ఉండి, 70 శాతం అంగవైకల్యం గలవారు, డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారు అర్హులని తెలిపారు. దరఖాస్తులు చేసుకోవడా నికి, మరిన్ని వివరాలకు %www.apdascac.ap.gov.in% వెబ్ సైట్ ని సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన దివ్యాంగులు సద్విని యోగం చేసుకోవాలని ప్రభుత్వ టెలిగ్రామ్ అడ్వైజరీ కమిటీ మెంబర్ %ఁ% నియోజవర్గ టిడిపి యువ నాయకుడు కురువ.రమేష్ కోరారు.

# ప్రజలకు దిక్సూచి ఎర్రజెండా: సిపిఎం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆత్మకూరు : రష్యా విముక్తి కోసమై సాగిన ఉద్యమం ప్రపంచ గతిని మార్చేసి తొలి కార్మిక రాజ్యం ఏర్పడిన రోజు అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, మండల కార్యదర్శి పి. సుధాకర్ లు అన్నారు.

1917 అక్టోబర్ విప్లవం ప్రపంచ చరిత్రలో నవశకారంభం, ప్రపంచ చరిత్రలో దోపిడీదారుల ఆధీనంలో రాజ్యాన్ని దోపిడి గురవుతున్న ప్రజానీకం కూల్చివేసిన రోజు సందర్భంగా పట్టణంలోని సిపిఎం కార్యాలయం దగ్గర పార్టీ జెండాను పట్టణ సీనియర్ నాయకులు ఎం. రజాక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు పార్టీ పట్టణ నాయకులు డి. రామ్ నాయక్ అధ్యక్షతన వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ విప్లవం మనలాంటి దేశాల్లో స్వాతంత్ర పోరాటాలను రగిలించింది బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని తరిమికొట్టేందుకు తోడ్పడిందని స్వాతంత్రం తరువాత కూడా సొంత కాళ్ళ మీద నిలబడేందుకు సహకరించిందని విశాలా బాగా తాగునీటి వెన్నుదన్నుగా సాగింది. అందుకే అక్టోబర్ విప్లవం భారతీయులకు మార్గ దర్శనం మరోసారి లేను చూపిన బాటలో సాగాల్సిన అవసరం ఉందని అమెరికన్ ఆధిపత్యాన్ని తీపి కొట్టాలని అన్నారు. తామే నిర్మాతలుగా మారిన సాధారణ ప్రజలు కార్మికులు రైతాంగం సైనికులు శక్తి సామర్థ్యాలే అక్టోబర్ విప్లవం అని ఆ పోరాట స్ఫూర్తిని భారత దేశ ప్రజలు కూడా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఏ సురేంద్ర, నాయకులు ఏ కిరణ్,గణపతి, సిలార్, మల్లయ్య మల్లయ్య, పుల్లయ్య, అబ్దుల్ రజాక్, ముర్తుజా, ఖాదర్బాషా, ప్రసాద్, కలిముల్ల, జబీబుల్లా,మక్బూల్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల కోసం ఎదురుచూస్తున్న ప్రజలు

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



పోరుమామిళ్ల మండలం మార్కాపురం గ్రామంలో దమ్మనపల్లి, కొత్రపాటి పల్లి గ్రామ పంచాయతీలకు చెందిన వైసిపి నాయకులు కార్యకర్తలు కోటి సంతకాల కార్యక్రమానికి విచ్చేసి జగనన్న పిలుపుమేరకు సంతకాల కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథులుగా మాజీ పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు మరియు స్థానిక జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు చేను రాజశేఖర్ స్థానిక ఎంపీటీసీ వెంకటేశ్వర్లు. సీతారాం రెడ్డి. ముని రెడ్డి. కృష్ణారెడ్డి. ఎల్ ఓబయ్య. (జెకె) డాక్టర్ బాబు. ఆంథోనీ. శివయ్య. పిరయ్య. ప్రసాద్. బాలుడు. వెంకటసుబ్బారెడ్డి. ఇంకా వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఆరోగ్యశ్రీని తీసుకువచ్చి సామాన్య ప్రజలకు సూపర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో వైద్యం అందే విధంగా చేయడం జరిగిందని, ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో మంజూరు చేసి అందులో ఐదు మెడికల్ కళాశాలలో ప్రారంభించడం జరిగిందని మరో రెండు మెడికల్ కళాశాలలో నిర్మాణాలు పూర్తి చేసి ఎలక్షన్ కోడ్ వల్ల ప్రారంభించలేకపోయారని మిగతా మెడికల్ కళాశాలలో వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు గారు 17 మెడికల్ కళాశాలలో తన అన్యులకు అప్పనంగా అందించేదానికి చేస్తున్నారని కావున ప్రజలందరూ భవిష్యత్తులో మన పిల్లలు డాక్టర్ చదువుకునే దానికి డబ్బులు ఉన్నవాళ్లే చదివే పరిస్థితి వస్తుందని కావున ఈ ప్రజా ఉద్యమాన్ని కోటి సంతకాల విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కోటి సంతకాల కోసం రాష్ట్ర ప్రజలందరూ కూడా పాల్గొనేందుకు ఎదురుచూస్తున్నారని వారు పేర్కొన్నారు. కోటి సంతకాలు అయిన తర్వాత రాష్ట్ర గవర్నర్ గారికి వైయస్సార్ పార్టీ తరఫున తమ నిరసన గలాన్ని వినిపించడం జరుగుతుందని నాగార్జున రెడ్డి గారు తెలిపారు.

# కార్యకర్తల సంక్షేమ నిధి కుటుంబ సభ్యుడిని కోల్పోయిన వారికి ఆర్థిక భరోసా



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వివిధ అనారోగ్య, ప్రమాదాలలో చనిపోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వరికుంట్ల సుబ్బయ్య, పోతాపి చిన్నయ్య, ఎంబడి చెవురమ్మ, కూరాకు జై సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులకు కార్యకర్తల సంక్షేమ నిధి నుండి మంజూరైన ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కులను గురువారం నాడు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ వారి కుటుంబ సభ్యులకి అందజేశారు. అనంతరం విజయమ్మ విలేకరులతో మాట్లాడుతూ....... ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నేత నారా లోకేష్ ఆలోచనలతో రూపుదిద్దుకున్న కార్యకర్తల సంక్షేమనిధి కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా కార్యకర్తల సంక్షేమాన్ని కర్తవ్యం గా భావించడం లేదని ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే 100 రూపాయల ప్రమాద బీమా చెల్లించిన వారికి ఐదు లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తుందన్నారు. ప్రమాదంలో, వివిధ అనారోగ్య కారణాలతో చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను కార్యకర్తల సంక్షేమ నిధి నుండి ఆర్థిక సాయం చేసి ఆదుకోవడం చంద్రబాబు నాయుడు దాతృత్వానికి నిదర్శమని కొనియాడారు

# 538వ భక్త కనకదాస జయంతిని విజయవంతం చేయండి

**కౌతాళం ఉదయం న్యూస్:**



8 వ తారీఖున జరగబోయే 538 వ భక్త కనకదాస జయంతిని ప్రతి ఒక్కరూ జయంతి వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కురువ సంఘం అధ్యక్షులు మరియు కురువ సంఘం జిల్లా కార్యదర్శి కురువ వీరేష్ అన్నారు.కనకదాసు జయంతిని ప్రభుత్వం నిర్వహించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు... అలాగే 8వ తారీఖున అనంతపూర్ జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో జరిగే కనకదాస నూతన విగ్రహ ఆవిష్కరణకు కర్నూలు జిల్లా నుంచి భారీ ఎత్తున కురువ కులస్తులు బయలుదేరి సభను విజయవంతం చేయాల్సిందిగా పేర్కొన్నారు.. కర్నూలు జిల్లాలోని ప్రతి ఒక్క నియోజకవర్గంలో పట్టణాలలో గ్రామాలలో కూడా కనకదాసు జయంతిని దిగ్విజయంగా ఏర్పాటు చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని అన్నారు... ఈ కార్యక్రమంలో కురువ సంఘం నాయకులు శివకుమార్ హనుమేష్ దేవేంద్ర బీరప్ప రమేష్ వీరలింగ తదితరులు పాల్గొన్నారు...

# టిడిపి కార్యకర్తను పరామర్శించిన ఐ. ఉగ్రసేనారెడ్డి...

**కొలిమిగుండ్ల నవంబర్ 7(ఉదయం న్యూస్):**



కొలిమిగుండ్ల మండలంలోని బెలుము సింగవరం గ్రామంలో నివాసముంటున్న టిడిపి కార్యకర్త దొమ్మరి వెంకటసుబ్బయ్యకు బ్లాక్ ఫంగస్ వ్యాధి సోకడం వల్ల అక్కడ శస్త్ర చికిత్స చేయించుకొని ఇటీవల హాస్పిటల్ నుండి ఇంటికి వచ్చాడు. విషయం తెలుసుకున్న అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఐ. ఉగ్రసేనారెడ్డి బెలుము సింగవరం గ్రామానికి చేరుకొని దొమ్మరి వెంకటసుబ్బయ్యను పరామర్శించాడు. బాధితుడి ఆరోగ్యం గురించి ఉగ్రసేనారెడ్డి తెలుసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఆర్థిక సహాయం వచ్చే విధంగా చేద్దామని ఉగ్రసేనారెడ్డి బాధితుడికి భరోసా ఇచ్చారు. ఉగ్రసేనారెడ్డి వెంట దోనపాటి శంకర్ రెడ్డి, రామాపురం భాస్కర్ రెడ్డి, సురేంద్ర, మధు, హుస్సేన్నా తదితరులు పాల్గొన్నారు.

# బెల్లీ ఫ్యాట్ తగ్గుతుందట..







ఆరోగ్యకరమైన శరీరం, మనస్సు కోసం బ్రీథింగ్ వర్కౌట్స్ చాలా హెల్ప్ చేస్తాయి. వీటిని చేయడం వల్ల దృష్టిని మెరుగుపరచడమే కాకుండా, ఏకాగ్రతను కూడా పెంచుతుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. మీ మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరిచి బరువుని తగ్గించడంలో మీకు సాయపడే బ్రీథింగ్ వర్కౌట్స్ కొన్ని ఉన్నాయి. అవేంటో వాటి వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి.

కపాలభాతి.. కపాలభాతి చేయడం వల్ల చాలా మంచి బెనిఫిట్స్ ఉన్నాయి. వీటిని చేయడం వల్ల మంచి పాజిటీవ్ రిజల్ట్స్ ఉంటాయి. జీర్ణ క్రియ పెరిగి జీర్ణ సమస్యలు దూరమవుతాయి. అంతేకాకుండా బరువు తగ్గడంలో హెల్ప్ చేస్తాయి.

నాడి శోధన.. శరీర కుడి, ఎడమ వైపులా బ్యాలెన్స్ చేయడంలో ఈ బ్రీథింగ్ వర్కౌట్ హెల్ప్ చేస్తుంది. బాడీని క్లెన్స్ చేస్తుంది. జీర్ణక్రియని ప్రేరేపించి కణాలకు ఆక్సిజన్ అందించి శరీరాన్ని పునరుద్ధరిస్తుంది. దీని వల్ల బరువు తగ్గడానికి హెల్ప్ అవుతుంది.

భస్త్రికా ప్రాణాయామం.. బాడీ సెల్యూలార్ స్థాయిలో జీవక్రియను పెంచే శక్తివంతమైన బ్రీథింగ్ వర్కౌట్. ఇది వేడిని ఉత్పత్తి చేస్తుంది. శరీర శక్తిమార్గాలను తెరుస్తుంది. దీని వల్ల స్టబర్న్ ఫ్యాట్ కూడా కరుగుతుంది. దీని వల్ల మీ బాడీ, బ్రెయిన్‌కి ఎనర్జీ అందుతుంది.

అగ్నిసార క్రియ.. ఈ బ్రీథింగ్ వర్కౌట్ చేయడం వల్ల ఉదర కండరాలని బలపరుస్తుంది. ఇది జీర్ణ రుగ్మతలను

తగ్గించడంలో సాయపడుతుంది. పొత్తికడుపులో వేడి అగ్నిని ఉత్పత్తి చేయడం ద్వారా పొత్తికడుపులో అదనపు కొవ్వుని బర్న్ చేస్తుంది. ఇది బాడీలో ఆక్సిజన్

ప్రవహాన్ని పెంచి జీవశక్తిని పెంచుతుంది. ముందుగా నెమ్మదిగా ఊపిరి పీల్చుకుని నోరు మూయాలి. గొంతులో మెల్లిగా హమ్మింగ్ చేయాలి. మీ వేళ్ళలో ఈ ధ్వని యొక్క కంపనాలు అనుభూతి చెందడానికి ప్రయత్నించండి. ఇది జీవక్రియని మెరుగుపరుస్తుంది. దీని వల్ల బాడీ ఫిట్‌గా మారుతుంది.

# పొట్టలో గడబిడే..!





వర్షాకాలంలో ప్రకృతి.. వర్షపు చినుకులు మనకు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి. వర్షం కురిస్తే వాతావరణం ఆహ్లాదకరంగా మారుతుంది. ఈ సీజన్‌లో టేస్టీ.. టేస్టీ.. ఫుడ్ తినాలనే కోరికలు ఎక్కువగా ఉంటాయి. అయితే, వర్షాకాలం ఆనందాన్నే కాదు.. రోగాలనూ వెంట తీసుకొస్తుంది. ఈ సీజన్‌లో అనారోగ్యాలు, అంటువ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలం తేమ ఎక్కువగా ఉంటుంది, ఇది బ్యాక్టీరియా, వైరస్‌ల పెరుగుదలకు అనువుగా ఉండే కాలం. ఇది మనం తీసుకునే ఆహార పదార్థాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. తేమ పెరగడం వల్ల, రోజూ తినే పండ్లు, కూరగాయలపైనా.. బ్యాక్టీరియా పెరుగుతూ

ఉంటుంది. ఇది ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది, జీర్ణ సమస్యలు ఎక్కువవుతాయి. వర్షాకాలం మీరు ఎలాంటి ఆహారాలకు దూరంగా ఉండాలో ప్రముఖ ఆయు ర్వేద వైద్యులు కపిల్ త్యాగీ మనకు వివరించారు.

అరటిపండ్లు.. ఆయుర్వేదం ప్రకారం, అరటిపండ్లను ఏ సీజన్‌లోనైనా తినవచ్చు, కానీ మీరు అరటిపండ్లను సాయంత్రం, రాత్రి పూట, ఖాళీ కడుపుతో తింటే మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. వర్షాకాలంలో అజీర్ణం, దగ్గు, ఆస్తమాతో బాధపడేవారు రాత్రిపూట అరటిపండ్లను తినకపోవడమే మంచిది. ఇది శరీరంలో కఫా దోషాన్ని తీవ్రం చేస్తుంది. శ్లేష్మం పెంచుతుంది. దీని కారణంగా శ్వాసకోశ సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఎక్కువ. వర్షాకాలంలో అరటిపండు తినాలంటే.. ఉదయం పూట తినండి.



వంకాయ.. వంకాయలు బర్నింగ్ సెన్సేషన్, గ్యాస్ సమస్యను కూడా పెంచుతాయి, కాబట్టి వర్షాకాలంలో వంకాయలో కీటకాలు వేగంగా వృద్ధి చెందుతాయి. పొరపాటున మీరు వంకాయలతో పాటు ఈ కీటకాలను తింటే.. మీకు వాంతులు, దురద, అలెర్జీ, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్, ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంది. వంకాయలో ఆల్కలాయిడ్ ఉంటుంది. వర్షాకాలంలో దాని ఆమ్ల స్థాయి



గణనీయంగా పెరుగుతుంది. ఇది శరీరానికి హాని కలిగిస్తుంది.

టమాటా, అల్లం.. వర్షాకాలంలో టమాటా ఎక్కువగా తింటే.. అజీర్ణం, గ్యాస్ సమస్యలు ఎదురవుతాయి. ఎందుకంటే, దీనిలో యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. అదేవిధంగా, అల్లం కూడా తక్కువగా తీసుకోవాలి. ఇది కడుపులో గ్యాస్, చికాకును పెంచుతుంది. ఆకు కూరలు.. వర్షాకాలం పాలకూర, బచ్చలికూర వంటి ఆకు కూరలు తినే ముందు జాగ్రత్త వహించాలి. అధిక తేమ కారణంగా.. ఈ ఆకులపై బ్యాక్టీరియా వృద్ధి ఎక్కువగా ఉంటుంది. వీటిని సరిగ్గా శుభ్రం చేయకుండా తీసుకుంటే.. జీర్ణకోశ ఇన్ఫెక్షన్లు, జీర్ణక్రియ సమస్యలు తలెత్తుతాయి. ఇవి వండే ముందు నీటితో బాగా శుభ్రం చేయండి.

క్రూసిఫెరస్ కూరగాయలు.. క్రూసిఫెరస్ కుటుంబానికి చెందిన కాలీఫ్లవర్, బ్రోకలీ, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్‌లో పోషకాలు అధికంగా ఉంటాయి. అయితే, వర్షాకాలంలో తక్కువగా తీసుకుంటేనే మంచిది. ఈ కూరగాయలలో బ్యాక్టీరియా ఎక్కువగా పెరుగుతుం టుంది. ఇది ఆరోగ్యానికి హాని చేస్తుంది.

బెర్రీలు.. వర్షాకాలం స్ట్రాబెర్రీలు, రాస్బెర్రీస్, బ్లాక్బెర్రీస్ వంటి బెర్రీలలో ఫంగస్ గ్రోత్ ఎక్కువగా ఉంటుంది. కలుషితమైన బెర్రీలు తింటే జీర్ణ సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయి.

# మాడిన గిన్నెలని వీటితో తోమితే...

మనం సాధారణంగా వంట చేసినప్పుడు కొన్ని కొన్నిసార్లు గిన్నెలు మాడిపోతుంటాయి. వీటిని క్లీన్ చేయాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటి వాటిని ఈజీగా ఎలా క్లీన్ చేయాలో తెలుసుకోండి. గిన్నెలు తోమడం కష్టంగా ఫీల్ అవుతుంటారు చాలా మంది. అయితే, ఇవి ఎక్కువగా మాడిపోయి జిడ్డుగా ఉంటే వాటిని తోమడం మంటే మరీ చిరాగ్గా ఉంటుంది. కానీ, మన వంటగదిలోని కొన్ని చిట్కాలు పాటిస్తే సమస్యని దూరం చేస్తుంది.

నిమ్మరసం.. నిమ్మరసం కూడా మరకల్ని క్లీన్ చేయడంలో చాలా బాగా పనిచేస్తుంది. మరకలు ఉన్న పాత్రలకి నిమ్మరసం రుద్దండి. అలానే కాసేపు నానబెట్టండి. ఆ తర్వాత సబ్బుతో వాటిని క్లీన్ చేయండి. చూడండి మీ గిన్నెలు తళతళ మెరుస్తాయి.

టామాటో సాస్.. ఇక స్టీల్ పాన్స్‌ని క్లీన్ చేయడంలో టమాటో సాస్ బాగా పనిచేస్తుంది. ఓ చెంచా టమాట కెచప తీసుకుని మురికిగా ఉన్న బౌల్స్‌కి రుద్ది రాత్రంతా అలానే ఉంచండి. ఇందులోని యాసిడ్ మొండి మరకలని క్లీన్ చేస్తుంది.

ఉల్లిపాయ.. ఉల్లిపాయలతో కూడా గిన్నెల్ని క్లీన్ చేయొచ్చు.













ఇందుకోసం ఉల్లిపాయ తొక్కల్ని నీటిలో వేసి మరిగించి 20 నుంచి 30 నిమిషాల పాటు ఉడికించాలి. తర్వాత ఈ నీరు పోసి డిష్ సోప్‌తో రుద్ది క్లీన్ చేయాలి.

వెనిగర్.. ఇక గిన్నెల్లో మురికిని క్లీన్ చేయడంలో వెనిగర్ చక్కగా పనిచేస్తుంది. ఓ కప్పు వెనిగర్ తీసుకుండి. దానిని పాన్‌లో వేసి రాత్రంతా నానబెట్టి ఉదయాన్నే డిష్‌ని సబ్బుతో క్లీన్ చేయండి. దీని వల్ల సమస్య తగ్గుతుంది.

ఉప్పు, బేకింగ్ సోడా.. ఉప్పు, బేకింగ్ సోడాలని చక్కని క్లీనింగ్ ఏజెంట్ అని చెప్పొచ్చు. వీటిని వాడడం వల్ల మరకలు తగ్గుతాయి. వంట సోడా గిన్నెలపై ఉన్న మరకలని క్లీన్ చేస్తుంది. ఈ బేకింగ్ సోడాని నీటితో కలిపి పేస్టులా చేయాలి. తర్వాత పాన్‌ని ఈ పేస్ట్‌తో రుద్ది కాసేపు ఉంచి ఆ తర్వాత క్లీన్ చేయండి.

కార్బోనేటెడ్ డ్రింక్స్.. చాలా మంది కూల్‌డ్రింక్స్‌ని తాగుతుంటారు. కానీ, వీటిని క్లీనింగ్ సెక్షన్‌లోనూ వాడొచ్చు. వీటిని మాడిపోయిన గిన్నెల్లో పోసి బాగా ఉడికించాలి. ఉడికిన తర్వాత దించి డిష్ వాష్ స్క్రబ్‌తో క్లీన్ చేయండి. దీని వల్ల కచ్చితంగా మాడిపోయిన గిన్నెలు చక్కగా క్లీన్ అవుతాయి.

## నంద్యాల జిల్లా వాసులకు రైల్వే శాఖ శుభవార్త



నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్

నంద్యాల అయ్యప్ప స్వామి భక్తులకు, జిల్లా వాసులకు దక్షిణ మధ్య రైల్వే శాఖ శుభవార్త చెప్పిందని, నంద్యాల మీదుగా కేరళలోని శబరిమలైకి10 స్పెషల్ ట్రైన్లు దక్షిణ మధ్య రైల్వేశాఖ ఏర్పాట్లు చేసినట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం తెలిపారు.తన విన్నపం మేరకుమచిలీపట్నం నుండి కొల్లంకు 5 స్పెషల్ రైళ్లు, కొల్లం నుండి నంద్యాల వైపు 5 స్పెషల్ ట్రెయిన్లు నడిపేందుకు కేంద్ర రైల్వే శాఖ అధికారులు అంగీకారం తెలిపినట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

నంద్యాల నుండి బనగానపల్లి మీదుగా డిసెంబర్, జనవరి నెలలో ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయని, నంద్యాల పార్లమెంటు పరిధిలోని అన్ని చోట్ల భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించాలనీ అయ్యప్ప భక్తులు ఈ రైళ్ల సేవలను ఉపయోగించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. రైలు నెంబర్ 07103 మచిలీపట్నం– కొల్లం ప్రతి శుక్రవారం డిసెంబర్ నెలలోని 5,12,19, జనవరి 9,16 తేదీలలో మచిలీపట్నం నుండి బయలుదేరి నంద్యాలకు రాత్రి 8:40 కు కొల్లం కు బయలుదేరుతుందని, రైలు నెంబర్ 07104 డిసెంబర్ 7,14,21 జనవరి 11,18 తేదీలలో ప్రతి ఆదివారం కొల్లం నుండి ఉదయం 2:30 కు బయలుదేరి మరుసటి రోజున నంద్యాలకు ఉదయం 3:20 కు చేరుకుంటుందని ఆమె అన్నారు. అయ్యప్ప స్వామి భక్తులకు, జిల్లా ప్రజలకు నంద్యాల పార్లమెంట్ లో ఏర్పాటు చేసిన ఈ 10 స్పెషల్ రైళ్లకు కేంద్ర రైల్వే అధికారులు అనుమతి ఇచ్చినందుకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ కు ధన్యవాదములు తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వైసిపి నాయకులు

తుగ్గలి:ఉదయం న్యూస్:



పత్తికొండ మాజీ శాసన సభ్యురాలు,ప్రస్తుత పత్తికొండ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ కంగాటి శ్రీదేవి జన్మదిన వేడుకలను వైసీపీ శ్రేణులు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు జిట్టా నాగేష్,వైసిపి సేవాదళ్ జిల్లా నాయకులు మోహన్ రెడ్డి,పత్తికొండ నియోజకవర్గం ఐటీ వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లికార్జున రెడ్డి,శ్రీరంగడు, గిరిగేట్ల విష్ణువర్ధన్ రెడ్డి లు కర్నూలులోని మాజీ ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా తుగ్గలి మండల పరిధిలోని గల నాయకులు, ప్రజాప్రతినిధులు,వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్చాలను అందజేసే జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వార్డులోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రంలోని 33 వ వార్డులో విద్యుత్ సమస్యలపై మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ ఫోన్ ద్వారా అధికారులకు విన్నపించగా వార్డులో పర్యటించడం జరిగింది . వార్డులో లో వోల్టేజీ సమస్య మురుగు కాలువలో ఇనుప స్తంభాలు తొలగించి సిమెంట్ స్తంభాలు ఏర్పాటు చేయడం నివాస గృహాలకు దగ్గరలో ఉన్న విద్యుత్ వైర్లను ప్రమాదం లేకుండా ఏర్పాటు చేయాలని శ్రీ వెంకటేశ్వర దేవాలయం ముందు రోడ్డు ఇరువైపులా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి రోడ్డుపైన వైర్లు లేకుండా చూడాలని మరియు భూమిపైనున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వెంటనే ప్రమాదాలకు గురి కాకుండా సేఫ్ జోన్ లో ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు వార్డు మొత్తం తిరిగి సూచించడం జరిగింది వార్డులోకి వచ్చిన విద్యుత్ అధికారులు SE. DE.AE అధికారులు వెంటనే వార్డులోని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని అసిస్టెంట్ ఏఈ లైన్మెన్ లకు ఆదేశాలు జారీ చేసి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది

## వీళ్లేం సెలబ్రిటీలు? రైనా, శిఖర్ ధావన్‌లపై: సజ్జనార్ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



క్రికెటర్లకు చెందిన రూ.11 కోట్ల ఆస్తులను జప్తు చేసిన ఈడీఇందుకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్‌ను సామాజిక మాధ్యమంలో పంచుకున్న సజ్జనార్.అభిమానాన్ని సొమ్ము చేసుకునే వీళ్లు ఆదర్శనీయమైన ఆటగాళ్లు ఎలా అవుతారని ప్రశ్న.ప్రముఖ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌పై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అసహనం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో వీరికి చెందిన రూ.11 కోట్ల ఆస్తులను ఈడీ జప్తు చేసింది. ఈ మేరకు వార్తా కథనాన్ని తన సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా పంచుకున్న సజ్జనార్, వీళ్ళేం సెలబ్రిటీలు? అంటూ వ్యాఖ్యానించారు. అభిమానాన్ని కూడా సొమ్ము చేసుకునే వీరు ఆదర్శనీయమైన ఆటగాళ్లు ఎలా అవుతారని ఆయన ప్రశ్నించారు.

ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి బానిసలై ఎంతోమంది యువకులు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సజ్జనార్ ఆవేదన వ్యక్తం చేశారు. వేలాదిమంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. సమాజాన్ని ఛిద్రం చేస్తోన్న బెట్టింగ్ భూతాన్ని ప్రోత్సహించిన ఈ క్రికెటర్లు కూడా బాధ్యులేనని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజానికి మేలు చేయడానికి, యువత ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి సెలబ్రిటీలు మంచి మాటలు చెప్పాలని హితవు పలికారు. అభిమానించే వారిని తప్పుదోవ పట్టించి, వారి ప్రాణాలను తీయడానికి కారణం కావొద్దని సూచించారు.




## 150 ఏళ్ల 'వందే మాతరం': స్వాతంత్ర్య స్ఫూర్తికి చిరస్మరణీయ ఘనత జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ:

ఉదయం న్యూస్ వనపర్తి

సమిష్టిగా "వందే మాతరం" ఆలాపన పోలీసు కుటుంబం దేశభక్తి ఏకతను చాటింది మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిన గీతానికి 150 సంవత్సరాల ఘన వందనందేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవానికి ప్రతీకగా నిలిచిన "వందే మాతరం" జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని, శుక్రవారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో "వందే మాతరం" జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, అధికారులు, కార్యాలయ సిబ్బంది కలిసి సమిష్టిగా "వందే మాతరం" గీతాన్ని సమూహికంగా ఆలపించారు.ఈ సందర్భంగా జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. వందే మాతరం" గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి ప్రేరణగా నిలిచిందని, ఈ గీతం భారత మాత పట్ల ఉన్న భక్తి, త్యాగం, మరియు దేశాభిమానానికి ప్రతీక అని తెలిపారు. ఈ వేడుకలు ప్రతి భారతీయునిలో దేశభక్తిని, ఐక్యతను, జాతీయ గౌరవాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు.జాతీయ గీతం పట్ల గౌరవభావాన్ని పెంపొందించాలని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరావు. స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్.రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ హాస్టల్ ను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి

తుగ్గలి:ఉదయం న్యూస్:



మండల వ్యాప్తంగా ఏర్పాటుచేసిన సీజనల్ హాస్టల్ ను ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేశారు.శుక్రవారం రోజున తుగ్గలి మండలంలో పత్తికొండ శాసన సభ్యులు కే.యి శ్యాం కుమార్ ఆదేశాల మేరకు పలు గ్రామాలలో సీజనల్ హాస్టల్స్ ను ప్రారంభించారు.మండల పరిధిలో ఎర్రగుడి,జిన్నగిరి,పగిడిరాయి,చెన్నంపల్లి,శభాస్పురం,రాంపల్లి,పెండెకల్లు గ్రామాలలో టీడీపీ మండల అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,ఏపీఎం రాధాకృష్ణ, సీసీలు, విద్యా కమిటీ చైర్మన్లు,ప్రజా ప్రతినిధులు,అధికారులు పాల్గొని సీజనల్ హాస్టల్ లను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత కల్పించి వలస వెళ్లే కుటుంబాల్లోని విద్యార్థులకు విద్యను అందించే విధంగా కృషి చేస్తుందని,పత్తికొండ శాసనసభ్యులు శ్యాం కుమార్ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారని కావున నేడు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని వారు తెలియజేశారు.దీనిని వలస వెళ్లె తల్లి తండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.





# పెద్దిలో చికిరి చికిరి స్టెప్పులు

రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబోలో వస్తున్న పెద్ది సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. జాన్వీ కథానాయిక కాగా ఆస్కార్ విన్నర్ రెహామాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే.. ఈ సినిమా నుంచి అప్డేట్ ఎప్పుడు వస్తుందా అని మెగా అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ షాట్ వీడియో ప్రపంచ వ్యాప్తంగా తెగ వైరల్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుండగా ఇటీవలే శ్రీలంకలో ఓ పాట సైతం చిత్రీకరణ పూర్తి చేసుకుని టీం తిరిగి వచ్చింది. వచ్చే మార్చిలో ఈ మూవీ ప్రేక్షకులకు ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి ఒక్కొక్కటిగా అప్డేట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమా నుంచి పాట రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన డైరెక్టర్ బుచ్చి బాబు సానా పాటకు సంబంధించి బుధవారం చిన్న గ్లిమ్స్ రిలీజ్ చేసి నవంబర్ 7, శుక్రవారం రోజున పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం బుచ్చిబాబు ఏకంగా ఈ సినిమా సంగీత దర్శకుడు రెహామాన్ నే రంగంలోకి దింపాడు. ఆయనతో తన ఫస్ట్ ఇంటరాక్షన్ గురించి వివరించి చివరకు ఈ సినిమా సాంగ్ సిట్యూవేషన్ చెప్పి ఓ ట్యూన్ అడగడం అయన వెంటనే చికిరి చికిరి అంటూ ఓ ట్యూన్ ఇవ్వడం అంతా చకచకా జరిగిపోయినట్లు చూపించారు. చివర్లో పాట ట్యూన్‌కు తగ్గట్టు రామ్‌చరణ్ వేసిన స్టెప్స్ ను సైతం చూపించి ఒక్క సారిగా పాటపై హైప్ పెంచేశారు. ఈ వీడియో బయటకు వచ్చిన క్షణాల్లోనే రామ్ చరణ్ హుక్ స్టెప్ సోషల్ మీడియాను కమ్మేసింది. రామ్ చరణ్ , మెగా అభిమానులే కాక చాలామంది నెటిజన్లు సైతం ఈ వీడియోకు, ఆ స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. రానున్న నెలరోజులు ఈ పాట ఇంటర్నెట్‌ను షేక్ చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎక్కడ చూసినా రామ్ చరణ్ స్టెప్పులే దర్శణమివడం గ్యారంటీ.




# గర్ల్‌ఫ్రెండ్ మూవీ సంతృప్తిని ఇచ్చే సినిమా

**నిర్మాత అల్లు అరవింద్ కామెంట్స్**

రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో, రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో రూపొందిన 'ది గర్ల్‌ఫ్రెండ్' ఈనెల 7న విడుదల కానుంది. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ చిత్రం ట్రైలర్ నుంచి మంచి హైప్ క్రియేట్ చేయడంతో సినిమాపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. సినిమా విడుదలకు మరో రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో తాజాగా బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. అల్లు అరవింద్ మాట్లాడుతూ.. పలు ఆసక్తికర అంశాలు పంచుకున్నారు. నేను చాలా సినిమాలు తీశాను, డబ్బులు సంపాదించాను. కానీ 'ది గర్ల్‌ఫ్రెండ్' మాత్రం తృప్తికోసం తీశాను అంటూ వ్యాఖ్యానించారు. 2021లో ఈ కథ విన్నప్పటి నుంచి సినిమా తీయాలని ఎదురుచూశాను. సమాజానికి బోల్డ్‌గా కొన్ని విషయాలు చెప్పాలనిపించింది. అందుకే ఈ సినిమా చేశాము. ఇది చాలా సున్నితమైన సబ్జెక్ట్. ప్రతి యువకుడు, యువతి తప్పకుండా చూడాల్సిన సినిమా ఇదని అన్నారు. ఇందులో ఎన్ని పాటలు ఉన్నాయి, ఎన్ని ÷టింగ్‌లు ఉన్నాయి, ఏం పంచ్‌లు ఉన్నాయనేది ఈ సినిమాకు వర్తించదని, 'మన ఇంట్లో ఆడవాళ్ల మనస్సుల్లో ఏమి కోరికలు, భావోద్వేగాలు ఉంటాయో ఈ సినిమా చూపిస్తుంది. కథ అతి సున్నితంగా మొదలై, అతి ఘాటుగా ముగుస్తుంది. చూసిన వారు ఈ సినిమాను మర్చిపోలేరు? ఈ కథ వెంటాడుతుంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' కి తక్కువ రేటింగ్ ఇవ్వలేరు అంత సంతృప్తికరంగా ఉంటుంది సినిమా అని స్పష్టం చేశారు. ప్రస్తుతం అల్లు అరవింద్ కూడా ముందుకు వచ్చి చెప్పిన ఈ మాటలు ఇప్పుడు సినిమాపై మరింత బజ్ తీసుకొచ్చేలా ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఓ విలేఖరి ఇటీవల బండ్ల గణెలిష్ చేసిన కామెంట్స్ గురించి మాట్లాడాలి అని అడగగా.. నేను ఆయన గురించి మాట్లాడను నాకంటూ ఓ స్థాయి ఉంది అంటూ కౌంటర్ ఇచ్చారు.

# రాహుల్ తాళి వ్యాఖ్యలపై దుమారం



అందాల రాక్షసి'తో హీరోగా, చి ల సౌ సినిమాతో దర్శకుడిగా మంచి పేరు సంపాదించుకున్న రాహుల్ రవీంద్రన్ ఇటీవల మంగళ సూత్రం విషయంలో చేసిన కామెంట్లు పెద్ద రచ్చ చేస్తున్నాయి. చూస్తూ ఉంటే సమస్య అంతకంతకు పెరిగేలానే ఉంది. ఇప్పటికే ఆయన భార్య, గాయని చిన్మయి తరుచూ పలు కామెంట్లతో నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉన్న సంగతి తెలిసిందే. ఆ ఇష్యూలు అలా ఉండగానే ఇప్పుడు రాహుల్ మాట్లాడిన మాటలు పెద్ద దుమారమే రేపుతున్నాయి. గీతా ఆర్ట్స్ సమర్పణలో రష్మిక మందన్నా కథానాయికగా రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' మరో రెండు రోజుల్లో 7న) విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న రాహుల్, ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పెళ్లి తర్వాత మహిళలు తప్పనిసరిగా మంగళసూత్రం ధరించాలనే ఆచారాన్ని నేను సమర్థించను. అది పూర్తిగా నా భార్య చిన్మయి ఇష్టం. నేను ఎప్పుడూ ఆమెపై బలవంతం చేయలేదు. ఒక మహిళ మెడలో తాళి ఉంటేనే ఆమె పెళ్లయిందని ఎందుకు గుర్తించాలి? మగవాడికి అలాంటి గుర్తు ఉండదు కదా? ఇది లింగ వివక్షలోకి వస్తుంది. సమాన హక్కులు రావాలంటే ఇలాంటి పాత ఆచారాలను ప్రశ్నించాలని చెప్పారు. ఈ వ్యాఖ్యలు వైరల్ అవ్వడంతో సోషల్ మీడియాలో విపరీతమైన స్పందన వస్తోంది. కొంతమంది నెటిజన్లు రాహుల్-చిన్మయి దంపతులను తీవ్రంగా విమర్శిస్తున్నారు. నీ భార్య తాళి వేసుకోదు.. నువ్వు జంధ్యం వేసుకున్నావా?, హిందూ సంప్రదాయాలను ఎందుకు అవమానిస్తున్నావు? అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం రాహుల్ అభిప్రాయాన్ని సమర్థిస్తూ.. ప్రతి ఒక్కరికీ తమ ఆలోచన స్వేచ్ఛ ఉంది. సమాజం మారాలంటే ఇలాంటి అభిప్రాయాలు రావాలి అని చెబుతున్నారు.

# మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాధ తెలుస్తుంది

టీవీ షోలో రష్మిక మందన్న సంచలన కామెంట్స్ ఈ ఏడాది ఇండియన్ సినీ పరిశ్రమలో రష్మిక మందన్నా సందడి ఎక్కువగా కనిపిస్తోంది. నెల, రెండు నెలల గ్యాప్‌లో ఓ సినిమా విడుదల చేస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. ఇప్పటివరకు ఆమె నటించిన నాలుగు సినిమాలు థియేటర్లలో విడుదలై మంచి విజయాన్ని సాధించాయి. గత ఏడాది డిసెంబర్‌లో విడుదలైన 'పుష్ప 2' తో రష్మిక తన సత్తా చాటుకోగా, ఈ ఏడాది 'ఛావా', 'సికందర్', 'కుబేర', 'థామా' చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు రష్మిక నటించిన తాజా చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' ఈ నెల 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో రష్మిక పలు ప్రమోషనల్ కార్యక్రమాల్లో బిజీగా ఉంది. షోలు, ఇంటర్వ్యూలలో పాల్గొంటూ అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె జగపతిబాబు హోస్ట్‌గా రన్ అవుతున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోలో పాల్గొని సందడి చేసింది. ఈ సందర్భంగా రష్మిక తన చిన్ననాటి అనుభవాలను పంచుకుంటూ, స్కూల్ రోజుల్లో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసింది. జగపతిబాబు అడిగిన ప్రశ్నలకు రష్మిక ఇచ్చిన సరదా సమాధానాలు ప్రేక్షకులను అలరించాయి. అంతేకాకుండా, షోలో రష్మిక మహిళలకు సంబంధించిన సమస్యలపై మాట్లాడింది. 'మగాళ్లకు కూడా పీరియడ్స్ వస్తే బాగుండని అనిపించింది. ఆ సమయంలో మహిళలు ఎదుర్కొనే నొప్పి, బాధ ఎలా ఉంటుందో అబ్బాయిలు కూడా అనుభవిస్తే వారికి అర్థం అవుతుందని చెప్పి అందర్నీ ఆకట్టుకుంది. ఆమె మాటలకు జగపతిబాబు, ఆడియెన్స్ ఇద్దరూ చప్పట్లు కొట్టారు. ఇక రష్మిక నటించిన 'ది గర్ల్ ఫ్రెండ్' ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా తెరకెక్కింది. దీక్షిత్ శెట్టి హీరోగా నటించిన ఈ చిత్రానికి రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించగా, ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహరించారు. గీతా ఆర్ట్స్ సమర్పణలో రూపొందిన ఈ చిత్రంలో ప్రేమకథలోని కొత్త కోణాన్ని చూపించబోతున్నట్లు దర్శకుడు తెలిపారు. ఈ సినిమా చూసిన తర్వాత అమ్మాయిలు తమ లవర్స్ గురించి ఆలోచించేలా ఉంటుందని ఆయన చెప్పడం విశేషం.



# అనగనగా ఒక రాజులో పాట పాడిన నవీన్

మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాను జనవరి 14న సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నారు. మ్యాడ్ ఫేం కళ్యాణ్ శంకర్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయాల్సి ఉండగా.. మారి చేతుల్లోకి వెళ్లింది. ఈ సినిమా కోసం నవీన్ పొలిశెట్టి సింగర్‌గా మారిపోయాడన్న వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజా సమాచారం ప్రకారం నవీన్ పొలిశెట్టి పాడిన ఈ పాట నవంబర్ మూడో వారంలో లాంచ్ కానుంది. ఇప్పటిదాకా విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ కామిక్ టచ్‌తో సాగుతూ సినిమాపై అంచనాలు




పెంచేస్తుంది. ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో ఈ చిత్రంలో మీనాక్షిచౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్లు ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా..

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,